




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక : 268 | కర్నూలు | శుక్రవారం 31 - 10 - 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## మోదీ చాలా కఠినమైన వ్యక్తి: ట్రంప్

‘మోదీ గారు చూడటానికి ఎంతో మంచి వ్యక్తిలా కనిపిస్తారు, కానీ ఆయన చాలా కఠినమైన వ్యక్తి’ అని అభిప్రాయపడ్డారు.




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురించి మాట్లాడుతూ, ‘మోదీ గారు చూడటానికి ఎంతో మంచి వ్యక్తిలా కనిపిస్తారు, కానీ ఆయన చాలా కఠినమైన వ్యక్తి’ అని అభిప్రాయపడ్డారు.ఆయన తన ఆసియా పర్యటనలో మిగతా 2లో

## అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను వెంటనే ప్రారంభిస్తాం

కీలకమైన రేర్ ఎర్త్
ఎగుమతులపై వివాదానికి తెర

ఫెంటానిల్ నియంత్రణకు కఠిన చర్యలు
తీసుకుంటామని జిన్‌పింగ్ హామీ



కొంతకాలంగా వాణిజ్య యుద్ధంతో అట్టుడుకుతున్న ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య గురువారం జరిగిన మిగతా 2లో

## శాంతియుత అణుశక్తికే మా మద్దతు

ఐరాసలో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నివేదికపై చర్చ
భారత్ తరపున ప్రసంగించిన రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి
వ్యవసాయం, ప్రజారోగ్యం రంగాల్లో అణుశక్తి పాత్ర కీలకంఐక్యరాజ్యసమితి
వేదికపై భారతీయ జనతా పార్టీ నాయకురాలు,
ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి భారతదేశానికి దేశానికి ప్రాతినిధ్యం వహించారు.
ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా జరిగిన చర్చల్లో
ఆమె భారతదేశం తరపున జాతీయ ప్రకటనను వినిపించారు.



వ్యవసాయం, ప్రజారోగ్యం రంగాల్లో అణుశక్తి పాత్ర కీలకంఐక్యరాజ్యసమితి వేదికపై భారతీయ జనతా పార్టీ నాయకురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి భారతదేశానికి దేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా జరిగిన చర్చల్లో ఆమె భారతదేశం తరపున జాతీయ ప్రకటనను వినిపించారు. పురందేశ్వరి భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం తరపున 80వ ఐక్యరాజ్యసమితి సమావేశానికి న్యూయార్క్‌లో హాజరయ్యారు. మిగతా 2లో

నవంబర్ 7న జరగాల్సిన
ఏపీ కేబినెట్ సమావేశం వాయిదా

ఆర్టీఐహెచ్‌తో విద్యార్థుల
ఆవిష్కరణల అనుసంధానం

నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో
ముఖ్యమంత్రి చంద్రబాబు

మొంథా తుపాన్ ప్రభావంతో ఏపీలోని అనేక ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి.

అనేకచోట్ల పంటనష్టంతో పాటు వేలాది కుటుంబాలు నిరాశ్రయులు అయ్యారు.తుపాన్ ప్రభావ పరిస్థితి, పంట, ఆస్తి నష్టంపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

గతంలో హుద్‌హుద్ తుపాన్‌తో విశాఖపట్నం అతలాకుతలం అయ్యింది.. వారం రోజుల్లోనే ఆనాడు పరిస్థితులను చక్కదిద్దాం..

తరువాత వచ్చిన తిత్లీ తుపాన్ సమయంలోనూ సమర్థంగా పనిచేశాం.. బడమేరు వరదను ఎదుర్కొన్నాం.. టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తున్నాం.. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుపాన్ పరిస్థితులను అంచనా వేశాం.. రాష్ట్ర సచివాలయం నుంచి గ్రామ సచివాలయం వరకు ఎప్పటికప్పుడు ఇన్ఫర్మేషన్ తీసుకున్నాం.. బాధితులు అందరినీ ఆదుకుంటాం.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.

యువతకు ఉద్యోగాల గేట్‌వేగా ‘నైపుణ్యం’ పోర్టల్, ప్రతి నెల

## జాబ్ మేళాలు

**శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధృవపత్రాల జారీ**

**తుపాన్ దాగుడుమూతలు ఆడింది: సీఎం చంద్రబాబు**

**అన్ని శాఖలు, విభాగాల డేటా అనుసంధానం**

**విదేశీ భాషల్ని నేర్చుకునేలా శిక్షణ**

**నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు సహకారం**



మొంథా తుపాన్ ప్రభావంతో ఏపీలోని అనేక ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. అనేకచోట్ల పంటనష్టంతో పాటు వేలాది కుటుంబాలు నిరాశ్రయులు అయ్యారు.తుపాన్ ప్రభావ పరిస్థితి, పంట, ఆస్తి నష్టంపై అధికారులతో మిగతా 2లో

రైతన్నలకు డిప్యూటీ సీఎం

## పవన్ భరోసా



- జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించారు.
- తుపాను కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించారు.
- కోడూరు మండలం కృష్ణాపురం గ్రామంలో నేలకొరిగిన వరి పైరును డిప్యూటీ సీఎం పరిశీలించారు.

జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మిగతా 2లో

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్

## ఓడిపోవడం కల



- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం కల్ల అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.
- తాను ఓడిపోతే ప్రభుత్వం పడిపోతుందని కేటీఆర్ గోతికాడ నక్కలా ఎదురుచూస్తున్నాడని కామెంట్ చేశారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం కల్ల అని మిగతా 2లో

## పంట నష్టపోయిన రైతులకు హెక్టార్‌కు రూ. 25 వేల పరిహారం

**మొంథా తుఫాన్ నష్టంపై రేపల్లెలో మంత్రి అనగాని సమీక్ష**

తుఫాన్ నష్టాన్ని తగ్గించడం చారిత్రాత్మకమని వెల్లడి

విపత్తు సమయంలో వైసీపీ నేతలు కనిపించలేదని విమర్శ

మొంథా తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, హెక్టార్‌కు రూ. 25 వేల వరకు పరిహారం అందించే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు



మొంథా తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా మిగతా 2లో

## “పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది.

**కూటమి సర్కార్ రైతుల నడ్డి విరిచింది: వైఎస్ జగన్**

తుపాను కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. ముఖ్యంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

మొంథా తుపాను నేపథ్యంలో పార్టీ నేతలతో వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



తుపాను కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. ముఖ్యంగా వరి రైతులు తీవ్రంగా మిగతా 2లో

## ‘మైనార్టీకి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉంది’



- గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు మైనార్టీకి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉందన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 13 వేల దొంగ ఓట్లు నమోదు చేయించింది
- ఈ విషయాన్ని సీఎం రేవంత్‌తోపాటు ఏఐసీసీ నేతలకు చెప్పానని మహేష్ కమార్ గౌడ్ స్పష్టం చేశారు.

గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు మైనార్టీకి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉందన్నారు మిగతా 2లో

జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్
అభ్యర్థిని గెలిపిస్తే ఏమైనా జరగొచ్చు

బీఆర్ఎస్ వర్కింగ్
ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయించినట్లు తెలిసిందని, ప్రజలు ఎలాగూ ఓటు వేయరని తెలిసి, దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు.

ఈ నియోజకవర్గంలో 13 వేల దొంగ ఓట్లు సృష్టించారని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్‌కు చెందిన వారు ఎవరో ఒకరు ఓటు వేస్తారని అనుమానం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో మంత్రులు కొత్త వేషాలు వేసుకుని అభివృద్ధి చేస్తామని గల్లీ లీడర్లలా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 13 వేల దొంగ ఓట్లు

## నమోదు చేయించింది

**దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారు: కేటీఆర్**

**మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్**

**రాష్ట్రంలో ఎటువంటి మార్పులైనా సంభవించవచ్చు**



‘కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించడంతో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదు. ఇందిరమ్మ రాజ్యం అంటూ.. పేదల కోసం ఒక్క ఇల్లు కట్టకున్నా హైడ్రా పేరిట బుల్డోజర్లతో పేదల ఇళ్లు కూల్చారు. యూసుఫ్‌గూడలో సన్మానం పేరిట ముఖ్యమంత్రే వెళ్లి సినీ కార్మికులతో శాలువాలు కప్పించుకున్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయించినట్లు తెలిసిందని, ప్రజలు ఎలాగూ ఓటు వేయరని తెలిసి, దొంగ ఓట్లతో మిగతా 2లో

## డబ్బులేమైనా చెట్లకు కాస్తున్నాయా?



- మహాఘట్‌బంధన్‌పై అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర విమర్శలు
- ప్రతి కుటుంబానికి ఉద్యోగం హామీపై విమర్శలు
- మోదీ, నితీశ్, లాలు సీమాంచల్‌ను నిర్లక్ష్యం చేశారని ఆరోపణ
- సీమాంచల్ అభివృద్ధికి ఎంఐఎం మాత్రమే ప్రత్యామ్నాయం అని వెల్లడి

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ బీహార్ రాజకీయాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా 2లో

# మోదీ చాలా కఠినమైన వ్యక్తి: ట్రంప్

భాగంగా దక్షిణ కొరియా లో మీడియాతో మాట్లాడుతూ, భారత్-పాకిస్థాన్ సంబంధాలు, వాణిజ్య ఒప్పందం, మోదీ వ్యక్తిత్వం గురించి వ్యాఖ్యానించారు.భారత్‌తో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు చేస్తామని ప్రకటించారు. ఇదే సందర్భంలో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, అందుకు మోదీ కఠిన వైఖరే కారణమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.'భారత్, పాకిస్థాన్‌ల విషయానికొస్తే నేను భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నాను.నాకు ప్రధాని మోదీ పై గొప్ప గౌరవం, ప్రేమ ఉన్నాయి. మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి' అని ట్రంప్ పేర్కొన్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు తాను మోదీకి ఫోన్ చేసి, 'మీరు పాకిస్థాన్‌తో యుద్ధం ప్రారంభిస్తే మేం మీతో వాణిజ్య ఒప్పందం చేసుకోలేం'అని చెప్పినట్లు ట్రంప్ గుర్తుచేసుకున్నారు. 'మోదీ చూడటానికి మంచి వ్యక్తి అయినా, ఆయన చాలా కఠినమైనవారు. యుద్ధం చేసి తీరుతామన్నారు. అయితే నా మాటలు విన్న రెండు రోజులకే మోదీ, షరీఫ్ నాతో మాట్లాడి యుద్ధాన్ని ఆపేశారు' అని ట్రంప్ వివరించారు.కొంతకాలంగా ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది.భారత్ రష్యా నుంచి చమురు కొనడం, అమెరికా భారత ఉత్పత్తులపై అధిక టారిఫ్‌లు విధించడం వంటి అంశాలు చర్చలకు అడ్డంకిగా మారాయి. అయితే ఇటీవల ట్రంప్, మోదీ ఫోన్‌లో మాట్లాడిన తర్వాత ఈ వివాదాలు పరిష్కారమైనట్లు తెలుస్తోంది. అమెరికా టారిఫ్‌లను 16 శాతానికి తగ్గించడానికీ, బదులుగా భారత్ రష్యా చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడానికీ అంగీకరించినట్లు సమాచారం.

### అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను వెంటనే ప్రారంభిస్తాం

సమావేశం ఫలప్రదమైంది. ఈ భేటీ అమెరికా-చైనా సంబంధాలలో ఒక 'అద్భుతమైన కొత్త ఆరంభం' అని ట్రంప్ అభివర్ణించారు. చర్చల అనంతరం చైనాపై సుంకాలను 10 శాతం తగ్గిస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. దీంతో పాటు పలు కీలక వాణిజ్య ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు.దక్షిణ కొరియాలోని బుసాన్ నగరంలో ఇరు నేతలు దాదాపు రెండు గంటల పాటు రహస్యంగా చర్చలు జరిపారు. అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ "ఇది ఒక అద్భుతమైన సమావేశం. ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నాం. ముఖ్యమైన అంశాలపై కుదిరిన ఒప్పందాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తాం" అని తెలిపారు. చైనా ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న 57 శాతం సుంకాన్ని 47 శాతానికి తగ్గిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇది తమ సద్భావనకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అత్యంత కీలకమైన పురోగతి రేర్ ఎర్త్ విషయంలో లభించింది. హైటెక్ తయారీ, రక్షణ పరికరాలకు అవసరమైన ఈ కీలక ఖనిజాల ఎగుమతులపై ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని ట్రంప్ స్పష్టం చేశారు. ఏడాది పాటు ఎలాంటి ఆటంకాలు లేకుండా రేర్ ఎర్త్‌ను అమెరికాకు ఎగుమతి చేసేందుకు చైనా అంగీకరించిందని, ఈ ఒప్పందం భవిష్యత్తులోనూ కొనసాగుతుందని ఓ అమెరికా అధికారి తెలిపారు.అదేవిధంగా, అమెరికా రైతులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న సోయాబీన్స్ కొనుగోళ్లను చైనా వెంటనే ప్రారంభిస్తుందని ట్రంప్ చెప్పారు. "భారీ మొత్తంలో సోయాబీన్స్, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు చైనా అంగీకరించింది. ఇది మా రైతులకు గొప్ప విజయం" అని ఆయన అన్నారు.అమెరికాలో ఒపియాయిడ్ సంక్షోభానికి కారణమవుతున్న ఫెంటానిల్ అనే డ్రగ్ ఉత్పత్తిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని జిన్‌పింగ్ హామీ ఇచ్చినట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ భేటీ పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, "పదికి పన్నెండు మార్కులు వేస్తాను" అని వ్యాఖ్యానించారు. సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా, తాను వచ్చే ఏడాది ఏప్రిల్‌లో చైనాలో పర్యటిస్తానని, ఆ తర్వాత జిన్‌పింగ్ అమెరికాకు వస్తారని ట్రంప్ ప్రకటించారు. ఆసక్తికరంగా, ఈ చర్చల్లో తైవాన్ అంశం అసలు ప్రస్తావనకే రాలేదని ఆయన చెప్పడం గమనార్హం.

# రైతన్నలకు డిప్యూటీ సీఎం పవన్ భరోసా

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించారు. తుపాను కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించారు. కోడూరు మండలం కృష్ణాపురం గ్రామంలో నేలకొరిగిన వరి పైరును డిప్యూటీ సీఎం పరిశీలించారు. పంట చేతికి వచ్చే సమయంలో తుపాను తమను ముంచేసిందంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా రైతులను ఆదుకుంటామని, అధైర్య పడవద్దని రైతులకు పవన్ ధైర్యం చెప్పారు.డిప్యూటీ సీఎంతో రైతులు తమ బాధను పంచుకున్నారు. తుపాను కారణంగా బాగా నష్టపోయామని.. ఎకరానికి రూ. 30 వేలు ఖర్చు అయ్యిందని తెలిపారు. తడిసిన ధాన్యం, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఇటువంటి ప్రకృతి విపత్తుల సమయంలో కౌలు రైతులకు అన్యాయం జరుగుతోందని అన్నారు. అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నామని.. కౌలు డబ్బులు కూడా రాని పరిస్థితి ఉందంటూ ఆవేదన చెందారు.ప్రభుత్వం నుంచి కౌలు రైతులకు సాయం అందేలా చూడాలని పవన్ కళ్యాణ్‌కు రైతులు వినతి చేశారు. రైతుల బాధలు విన్న డిప్యూటీ సీఎం.. వారికి ధైర్యం చెప్పారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని.. ఎవరూ ఆందోళన చెందవద్దని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు. అలాగే రెండు మూడు రోజుల్లో పంట నష్టం అంచనాలు పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని పవన్‌కు కలెక్టర్ బాలాజీ వివరించారు.కాగా.. జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.. పవన్ కళ్యాణ్‌తో కలిసి పర్యటనలో పాల్గొన్నారు.

## మూడు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందంటున్నారు

పట్టుకోవడం వల్లే కాంగ్రెస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆమె విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉండగా, వారిలో లక్షకు పైగా ముస్లిం మైనారిటీ ఓటర్లు ఉన్నారని డీకే అరుణ తెలిపారు. ఈ ఓట్లను తమ వైపు తిప్పుకోవాలనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ ఇప్పుడు అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలని చూస్తోందని ఆరోపించారు. మైనారిటీలు ఈ విషయాన్ని గమనించి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు.తెలంగాణలో కాంగ్రెస్ పాలన గాడితప్పిందని, ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీకే అరుణ దుయ్యబట్టారు. "ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు నాతో ప్రచారానికి రావాలి. వారి వైఫల్యాలను నేను నిరూపిస్తా" అని సవాల్ విసిరారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోవడం కల

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను ఓడిపోతే ప్రభుత్వం పడిపోతుందని కేటీఆర్ గోతికాడ నక్కలా ఎదురుచూస్తున్నాడని కామెంట్ చేశారు. ఆయన మాట్లాడుతున్న మాటలతో కుట్ర, కుతంత్రం అంతా బయటపడిందని తెలిపారు. పదవి కోసం ఎంత నీచానికైనా దిగజారుతామని ఆయనే బహిరంగంగానే చెప్పుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఏ సీఎం కుర్చీలో రేవంత్‌రెడ్డి కూర్చోవడం జీర్ణించుకోలేక కేటీఆర్ తెగ గింజుకుంటున్నాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే తమ ప్రభుత్వం కూలిపోతుందని నీచపు మాటలు మాట్లాడిన వ్యక్తి కేటీఆర్ అని ఫైర్ అయ్యారు. వాళ్ల అయ్య కుట్రలు, కుతంత్రాలు తెలిసే 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ ప్రభుత్వానికి మద్దతు తెలిపారని గుర్తు చేశారు.ఇన్నాళ్లు ఎమ్మెల్యేలు కొట్టిన దెబ్బకు కేటీఆర్ మైండ్ బ్లాంక్ అయి నోరు మూసుకున్నాడని, ఇప్పుడు మళ్లీ జూబ్లీహిల్స్ బై పోల్ వేళ మళ్లీ అవే మాటలు మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం కల అని కామెంట్ చేశారు. తమ గెలుపు తర్వాత కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఉంటుందో.. లేక ఊడుతుందో చూసుకోవాలని హితవు పలికారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోలేదా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత అసలు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలోనే ఉండదన్నారు.

# డబ్బులేమైనా చెట్లకు కాస్తున్నాయా?

మహాఘట్‌బంధన్ నేత తేజస్వీ యాదవ్‌తో పాటు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆర్జేడీ చీఫ్ లాలు ప్రసాద్ యాదవ్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్న తేజస్వీ హామీని ఆయన తీవ్రంగా ఎద్దేవా చేశారు. ఈ హామీని అమలు చేయాలంటే రాష్ట్రంలో దాదాపు 2.5 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంటుందని, దీనికి సుమారు 8 లక్షల కోట్ల రూపాయల వ్యయం అవుతుందని ఒవైసీ లెక్కలు చెప్పారు. "బీహార్ వార్షిక బడ్జెట్టే కేవలం 2 లక్షల కోట్లు. మరి 8 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు? డబ్బులు చెట్లకు కాస్తాయా?" అని ఒవైసీ ప్రశ్నించారు. ఇది కేవలం నెరవేర్చలేని హామీ అని, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని కొట్టిపారేశారు.ఇతర నేతలు కూడా సీమాంచల్ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఒవైసీ ఆరోపించారు. "ప్రధాని మోదీ మనసు గుజరాత్‌పై ఉంటే, లాలు యాదవ్‌కు తన కుమారుడిపై తప్ప మరో ధ్యాస లేదు. ఇక ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ దృష్టి అంతా రాజ్‌గిర్‌పైనే" అని ఆయన విమర్శించారు.

## 'మైనార్టీకి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉంది'

టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌తోపాటు ఏఐసీసీ నేతలకు చెప్పానని మహేష్ కమార్ గౌడ్ స్పష్టం చేశారు. తమది సెక్యూలర్ పార్టీ అని, మైనార్టీని మంత్రి వర్గంలోకి తీసుకోవాలని ఆలోచన ఎప్పట్నుంచో ఉందన్నారు. అజారుద్దీన్ తనను కలిసి వెళ్లారన్నారు. సీఎం రేవంత్‌ను కూడా అజార్ కలుస్తారని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ కేబినెట్ విస్తరణ జరగనుంది. ప్రస్తుతం మూడు మంత్రి పదవులు ఖాళీ ఉండగా.. ఎల్లుండి(అక్టోబర్ 31, శుక్రవారం) కేబినెట్‌లోకి అజారుద్దీన్ చేరనున్నారు. రాజభవన్‌లో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేసే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితం రేవంత్‌రెడ్డి. ?ముగ్గురిని మంత్రి వర్గంలోకి తీసుకున్నారు.అజారుద్దీన్‌కి ఎమ్మెల్సీ ఇస్తామని గతంలో కాంగ్రెస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవల ప్రభుత్వం.. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రతిపాదన పంపింది. నిన్న(అక్టోబర్ 28, మంగళవారం) సాయంత్రం సీఎం రేవంత్‌ను అజారుద్దీన్ కలిశారు. అజారుద్దీన్ రాకతో కేబినెట్‌లో ఇంకా రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి.మాజీ క్రికెటర్, టీమిండియా మాజీ కెప్టెన్ అయిన ముహమ్మద్ అజహరుద్దీన్.. 2009 ఫిబ్రవరి 19వ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున మురాదాబాద్ (ఉత్తరప్రదేశ్) లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత 2014లో టోంక్ (రాజస్థాన్) నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

# యువతకు ఉద్యోగాల గేట్‌వేగా 'నైపుణ్యం' పోర్టల్, ప్రతి నెల జాబ్ మేళాలు

సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో హుద్‌హుద్ తుపాన్‌తో విశాఖపట్నం అతలాకుతలం అయ్యింది.. వారం రోజుల్లోనే ఆనాడు పరిస్థితులను చక్కదిద్దాం.. తరువాత వచ్చిన తిత్లీ తుపాన్ సమయంలోనూ సమర్థంగా పనిచేశాం.. బడమేరు వరదను ఎదుర్కొన్నాం.. టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తున్నాం.. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుపాన్ పరిస్థితులను అంచనా వేశాం.. రాష్ట్ర సచివాలయం నుంచి గ్రామ సచివాలయం వరకు ఎప్పటికప్పుడు ఇన్ఫర్మేషన్ తీసుకున్నాం.. బాధితులు అందరినీ ఆదుకుంటాం.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా తుపాన్ కారణంగా జరిగిన పంటనష్టంపై ఇప్పటికే ప్రభుత్వం ప్రాథమిక అంచనాకు వచ్చినట్టు ఆయన తెలిపారు. వరి, మొక్కజొన్న, పత్తి. అరటి, ఇతర ఉద్యాన వన పంటలు బాగా దెబ్బతిన్నట్టు అధికారులు అంచనా వేసి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సమగ్ర నివేదిక తయారు చేయాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు."ఈ తుఫాన్ దాగుడుమూతలు ఆడింది. కాకినాడలో తీరం దాటుతుందని అంతా చెప్పారు. అంతర్వేది దగ్గర తీరం దాటి తెలంగాణలో ఎక్కువగా వర్షం కురిసింది. అనుకున్న చోట కాకుండా వేరే ప్రాంతాల్లో వర్షాలు పడ్డాయి. రిజర్వాయర్లలో ఎంత వాటర్ ఉందో గుర్తించి ముందుగానే ప్లాన్ చేస్తున్నాం. ఇప్పుడు ఫ్లాష్ ఫ్లడ్స్ వస్తున్నాయి" అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం మరోసారి వాయిదా పడింది. నవంబర్ 7న జరగాల్సిన కేబినెట్ భేటీని వాయిదా వేస్తున్నట్లు సీఎస్ కార్యాలయం అధికారిక నోట్ విడుదల చేసింది.మంత్రివర్గ సమావేశం వాయిదాపై అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అలాగే నవంబర్ 10వ తేదీ కేబినెట్ సమావేశం జరగనున్నట్లు సీఎస్ ప్రకటించారు. తాజా సమాచారం ప్రకారం.. కేబినెట్ భేటీలో రాష్ట్రంలో అమలు చేయనున్న పలు కీలక సంక్షేమ పథకాలు, పెట్టుబడులపై నిర్ణయాలు, తుఫాన్ నష్టాల అంచనా నివేదికలపై చర్చ జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఆర్థిక సాయంపై, రాబోయే విశాఖ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. సీఎం చంద్రబాబు నాయుడు లండన్ పర్యటన అనంతరం రాష్ట్రానికి తిరిగి వచ్చిన వెంటనే ఈ భేటీ జరగనుంది. రాష్ట్ర పరిపాలనలో కీలక నిర్ణయాలు, బడ్జెట్ సమీక్షలు, కొత్త పెట్టుబడి ఒప్పందాలపై చర్చ జరగనున్నందున ఈ కేబినెట్ భేటీపై అన్ని వర్గాల దృష్టి కేంద్రీకృతమైంది.యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్‌వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 నాటికి 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలని అన్నారు.గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు.క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని, స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తం 15 క్లస్టర్ల ద్వారా పరిశ్రమలకు మానవ వనరులను అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానంపై ఆస్ట్రేలియాలో అధ్యయనం చేసి అమలు చేస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు.విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా 'నైపుణ్యం' పోర్టల్‌ను తీర్చిదిద్దాలన్నారు. అభ్యర్థులు ఏ రంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలో ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు.ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,44,000 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నైపుణ్యం పోర్టల్ నుంచి ఏఐ ద్వారా అభ్యర్థులు తమ రెజ్యూమ్‌ను రూపొందించుకునే వెసులుబాటు కల్పించినట్టు వెల్లడించారు. వాట్సప్ ద్వారా ఉద్యోగావకాశాల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అన్ని శాఖలు, విభాగాల డేటా బేస్‌ను సమీకృతం చేసి నిజమైన నిరుద్యోగులను గుర్తిస్తున్నామని అధికారులు వివరించారు.ఎక్కడ, ఏ రంగంలో శిక్షణ అందిస్తున్నాం, జాబ్ మేళాలు ఏ ప్రాంతంలో నిర్వహిస్తున్నాం, ఏయే సంస్థల్లో ఎలాంటి ఉద్యోగ ఖాళీలు ఉన్నాయనే దానిపై పోర్టల్ నుంచి అభ్యర్థులకు సమాచారం అందేలా తీర్చిదిద్దామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఉద్యోగార్థులు ఇంటర్వ్యూలకు సిద్ధమయ్యేలా ఏఐ సిమ్యులేటర్ సైతం నైపుణ్యం పోర్టల్‌లో అందుబాటులో ఉందన్నారు.'పోర్టల్‌లో ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇంజినీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు, వివిధ విద్యా సంస్థలతో పరిశ్రమలు, సంస్థలను అనుసంధానించాలి. విద్యా సంస్థలకు ఫ్యూచర్ ట్రెండ్స్ తెలిసేలా చేయాలి. ప్లేస్మెంట్ వివరాలనూ ట్రాకింగ్ చేసేలా ఉండాలి. స్కిల్ టెస్టింగ్‌కు కూడా అవకాశం కల్పించాలి. పాఠశాల స్థాయిలో విద్యార్థుల నూతన ఆవిష్కరణలను మరింత ఉన్నతీకరించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అనుసంధానించాలి. విదేశాల్లో ఉద్యోగావకాశాలు సులభంగా పొందేందుకు వీలుగా ఆయా దేశాల స్థానిక భాషలను నేర్చుకునేలా శిక్షణ అందించాలి. ఏపీ ఎన్ఆర్టీ ద్వారా ఉద్యోగ సమాచారం పొందేలా చూడాలి. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఏపీలో యువత అందరికీ ఏ రంగంలో నైపుణ్యం కావాలో దానికి సంబంధించిన శిక్షణ, ప్రస్తుతమున్న సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేలా పునఃశిక్షణ, ఉత్తమ శిక్షణ అందించాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ వేముల శ్రీనివాసులు, డీజీపీ శివధర్ రెడ్డి, ఎండీ అశోక్ రెడ్డి, తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై పౌర సరఫరాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు తగిన సూచనలు చేయాలన్నారు. ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సూచించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 13 వేల దొంగ ఓట్లు నమోదు చేయించింది

గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. ఈ నియోజకవర్గంలో 13 వేల దొంగ ఓట్లు సృష్టించారని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్‌కు చెందిన వారు ఎవరో ఒకరు ఓటు వేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన 'మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం'లో కేటీఆర్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో మంత్రులు కొత్త వేషాలు వేసుకుని అభివృద్ధి చేస్తామని గల్లీ లీడర్లలా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను అంగట్లో సరుకులా కొని ఉప ఎన్నికలో గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి స్వయంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఆయన గెలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఓటర్లు ఆలోచించాలని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రూ.వెయ్యి కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి ఒక్క పని చేయలేదన్నారు. అభివృద్ధి నిధుల కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

ఒక్కరూ సంతోషంగా లేరు

'కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించడంతో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదు. ఇందిరమ్మ రాజ్యం అంటూ.. పేదల కోసం ఒక్క ఇల్లు కట్టకున్నా హైడ్రా పేరిట బుల్డోజర్లతో పేదల ఇళ్లు కూల్చారు. యూసుఫ్‌గూడలో సన్మానం పేరిట ముఖ్యమంత్రే వెళ్లి సినీ కార్మికులతో శాలువాలు కప్పించుకున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరిట మోసగించారు. బడ్జెట్‌లో ఏటా బీసీలకు రూ.20 వేల కోట్లు పెడతామని, ఆ దిశగా రేవంత్ ప్రయత్నం చేయలేదు'అని కేటీఆర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, గంగుల కమలాకర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, కోరుకంటి చందర్ తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెల్చిస్తే మళ్లీ మూడేళ్ల వరకు ప్రజలు వేచి చూడాల్సిన అవసరం రాకపోవచ్చని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే రాష్ట్రంలో ఏమైనా జరగొచ్చని, ఎటువంటి మార్పులైనా సంభవిస్తాయన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మున్నూరుకాపు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెసకు బుద్ధి చెప్పాలని, భవిష్యత్తులో కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. 4కోట్లమంది రాష్ట్ర ప్రజలు 4లక్షలమంది ఓటర్ల వైపు చూస్తున్నారని, జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎసకు ఓట్లేస్తే కాంగ్రెసకు బుద్ధి వస్తుందన్నారు. కాంగ్రెసకు ఓటేయాలనే ఉత్సాహం ఎవ్వరిలోనూ కనిపించడం లేదని, అందుకే కాంగ్రెస్ కొత్తవేషాలు వేస్తోందని, మంత్రులు గల్లీ లీడర్లలాగా తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. దొంగఓట్లతో అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ 12 నుంచి 13వేల దొంగఓట్లు సృష్టించిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి రెండేళ్ల కిందట ప్రజలు మోసపోయారని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ డబ్బులిస్తే తీసుకోవాలని, ఓటుమాత్రం బీఆర్ఎస్ అభ్యర్థికే వేయాలని ఆయన ఓటర్లకు సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క ఇల్లు కూడా కట్టకపోగా, వేలాది ఇళ్లను నేలమట్టం చేశారని, పెద్దల ఇండ్లజోలికి వెళ్లని హైడ్రా పేదల ఇళ్లు కనిపిస్తే కూల్చివేస్తోందన్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే ఇది జరుగుతుందని తాము ముందే చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని కేటీఆర్ చెప్పారు.

# పంట నష్టపోయిన రైతులకు హెక్టార్‌కు రూ. 25 వేల పరిహారం

నిలుస్తుందని, హెక్టార్‌కు రూ. 25 వేల వరకు పరిహారం అందించే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేపల్లెలోని మున్సిపల్ కార్యాలయంలో తుఫాన్ వరద ప్రభావంపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పంట నష్టానికి సంబంధించిన వివరాలను అధికారులు సేకరిస్తున్నారని వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎదురైన మొంథా తుపాను ప్రభావాన్ని తగ్గించడానికి చేసిన కృషి ఒక చరిత్ర. గత ఆరు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ మైక్రో లెవల్‌లో పరిస్థితిని పర్యవేక్షించారు. వారి కృషితోనే ప్రాణ, ఆస్తి నష్టాన్ని పెద్ద ఎత్తున నివారించగలిగాం. అనివార్య కారణాలతో ఇద్దరు మరణించడం బాధాకరం" అని అన్నారు.తుపాను సహాయక చర్యల్లో కూటమి పార్టీల నేతలు బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పాల్గొన్నారని, అయితే విపత్తు సమయంలో వైసీపీ నేతలు ఎక్కడా కనిపించలేదని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి బాధితులను పరామర్శించారని, కానీ గత ముఖ్యమంత్రి మాత్రం ఓ స్టేజీ ఏర్పాటు చేసి బాధితులను తన వద్దకే రప్పించుకున్నారని విమర్శించారు.తుపాను వల్ల ఇళ్లు దెబ్బతిన్న వారిని, మత్స్యకారులను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారులకు అదనపు సహాయం అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న సహాయం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రచార వేగాన్ని పెంచారు. బుధవారం నాడు ముజఫర్‌పూర్‌లోని సక్రా నియోజకవర్గంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీకి ప్రజల బాధల కన్నా ఓట్లే ముఖ్యమని ఆయన ఆరోపించారు.వర్షంలోనూ ప్రసంగాన్ని కొనసాగించిన రాహుల్ గాంధీ, "నరేంద్ర మోదీకి ఓట్లు తప్ప మరేదీ పట్టదు. మీరు ఓటు వేస్తామని చెప్పండి, ఆయన వేదికపై డ్యాన్స్ చేయమన్నా చేస్తారు. ఓట్లు పొందడానికి ఆయన ఏదైనా చేయగలరు" అని ఎద్దేవా చేశారు. రాజకీయ లబ్ధి కోసం ప్రధాని మోదీ మతపరమైన మనోభావాలను వాడుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. "ఛఠ్ పూజ సమయంలో ప్రజలు యమునా నదిలో స్నానాలు చేస్తూ పూజలు చేస్తుంటే, మోదీ మాత్రం తన కోసం ప్రత్యేకంగా నిర్మించుకున్న స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేశారు. దీన్నిబట్టి బీహార్ ప్రజల విశ్వాసాలతో ఆయనకు సంబంధం లేదని, కేవలం మీ ఓట్లు మాత్రమే కావాలని స్పష్టమవుతోంది" అని విమర్శించారు.ప్రధాని మోదీ పేదల కోసం కాకుండా పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. "ఎన్నికల తర్వాత నరేంద్ర మోదీ రైతులు లేదా పేదలతో కనిపించరు. ఆయన చిన్న పరిశ్రమలను నాశనం చేసి, కేవలం పారిశ్రామికవేత్తలకే లబ్ధి చేకూరుస్తున్నారు.

# "పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది.

నష్టపోయారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మొంథా తుపాను నేపథ్యంలో పార్టీ నేతలతో వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను ప్రభావంపై పార్టీ నేతలతో చర్చించారు."పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది. దీనివల్ల దిగుబడులు బాగా దెబ్బతింటాయి. నేలకొరిగిన పంట తిరిగి నిలబడ్డం కష్టమయ్యే పరిస్థితి. దాదాపు 25 జిల్లాల్లో ప్రభావం చూపింది. ఉన్న సమాచారం ప్రకారం 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 11 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం దాటిల్లింది. 1.14 లక్షల ఎకరాల్లో పత్తి, 1.15 లక్షల ఎకరాల్లో వేరు శనగ, 2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.9 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలు దెబ్బతిన్నాయి. పార్టీ పరంగా రైతులకు తోడుగా నిలబడాలి" అని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. "మన ప్రభుత్వంలో ఆర్బీకేల వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది. ప్రతి పంటకూ ఇ-క్రాప్ చేసే వాళ్లం. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయంతో గట్టిగా పనిచేసేది. ఉచిత పంటలబీమాతో రైతులకు భరోసా ఉండేది. 80 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా అందుబాటులో ఉండేది. 70 లక్షల ఎకరాల పంట బీమా పరిధిలో ఉండేది. ఇవాళ ప్రీమియం కట్టిన రైతులు 19 లక్షలమందికి మాత్రమే బీమా అందుబాటులో ఉంది. మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు మనం అండగా ఉండాలి.ఈ 16 నెలల్లో అల్పపీడనలు, వాయుగుండాలు, తుపాన్లు కారణంగా 16 వచ్చాయి. ఎంతమందికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందింది, నష్టపోయిన రైతులను ఎంతమందిని ఆదుకున్నారు చూస్తే.. గుండుసున్నాయే కనిపిస్తుంది. ఏ రైతునూ ఆదుకున్న పరిస్థితి లేదు. ఇ-క్రాప్ అందించిన పరిస్థితి కూడా లేదు. వాళ్లు వేసిన అరకొర లెక్కల ప్రకారమే 5.5 లక్షలమంది రైతులకు రూ.600 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. మిర్చికి క్వింటాలుకు రూ.11,781కి కొనుగోలు చేస్తామన్నారు ఒక్క రూపాయికూడా రైతుకు ఇవ్వలేదు. పొగాకును కొనుగోలు చేస్తామ న్నారు దిక్కూ మొక్కూ లేదు. మామిడిని కిలో రూ.12లకు కొనుగోలు చేస్తామన్నారు. ఒక్క రైతుకూ మంచి చేయలేదు. తర్వాత హెక్టారుకు రూ.50వేలు ఇస్తామన్నారు. అదికూడా ఇచ్చిన పాపాన పోలేదు.ఇ-క్రాప్ నీరుగార్చారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే పరిస్థితి లేదు. ఏ పంటకూ గిట్టుబాటు ధర ఇచ్చే పరిస్థితి లేదు. ఇవన్నీ మానవ తప్పిదాలు. మన హయాంలో మనమే ప్రభుత్వం తరఫున ప్రీమియం కట్టి 54.55 లక్షల మంది రైతులకు రూ.7800 కోట్లు ఇన్సూరెన్స్ ఇప్పించగలిగాం. కాని ఇవాళ పరిస్థితి దారుణంగా ఉంది. ఈ ప్రభుత్వం రైతుల నడ్డి విరిచింది" అంటూ వైఎస్ జగన్ మండిపడ్డారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల అగ్రనేతల పర్యటనలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ నేడు ముజఫర్‌పూర్, ఛప్రాలలో రెండు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు.

# శాంతియుత అణుశక్తికే మా మద్దతు

ఈ సందర్భంగా ఆమె.. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నివేదికపై మాట్లాడుతూ.. పురందేశ్వరి "భారతదేశం ఎప్పటికీ శాంతియుత అణుశక్తి వినియోగానికి కట్టుబడి ఉందని" స్పష్టం చేశారు.అణు సాంకేతికతను శాంతియుత ప్రయోజనాలకే వినియోగించాలనే దృక్పథాన్ని భారత్ కొనసాగిస్తోందని, ప్రపంచ శాంతి, స్థిరాభివృద్ధి దిశగా భారతదేశం నిరంతరం కృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఎంపీ పురందేశ్వరి తన ప్రసంగంలో భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం తరపున మాట్లాడడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగం భారత ప్రతినిధి వర్గం నుంచి ప్రశంసలు అందుకుంది. ఐరాసలో భారత స్థానం బలపడేలా ఆమె స్పష్టమైన వ్యాఖ్యలు చేసినట్లు విదేశాంగ వర్గాలు పేర్కొన్నాయి.ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో భారత ప్రతినిధిగా బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రసంగించారు. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నివేదికపై జరిగిన చర్చలో ఆమె భారత్ తరఫున జాతీయ ప్రకటన చేశారు. అణు విజ్ఞానం, సాంకేతికతను శాంతియుత ప్రయోజనాల కోసం సురక్షితంగా, భద్రంగా వినియోగించడంలో IAEA పోషిస్తున్న కీలక పాత్రకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆమె స్పష్టం చేశారు.అణుశక్తి వల్ల బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయని పురందేశ్వరి అభిప్రాయపడ్డారు. కేవలం విద్యుత్ రంగంలోనే కాకుండా సుస్థిర అభివృద్ధి, ప్రజారోగ్యం, వ్యవసాయం, నీటి నిర్వహణ, వాతావరణ మార్పుల నియంత్రణ వంటి అనేక రంగాల్లో అణు సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఈ దిశగా భారతదేశం సాధించిన ప్రగతి అసాధారణమైనదని ఆమె పేర్కొన్నారు.ముఖ్యంగా, ప్రజారోగ్య రంగంలో సాధించిన విజయాన్ని పురందేశ్వరి ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం దేశీయంగా అభివృద్ధి చేసిన 'CAR-T సెల్ థెరపీ' ద్వారా తక్కువ ఖర్చుతోనే క్యాన్సర్ చికిత్సను అందుబాటులోకి తీసుకురావడం గర్వకారణమని తెలిపారు. ఇది అణు పరిజ్ఞానం మానవాళికి ఎంతగా ఉపయోగపడుతుందో చెప్పడానికి ఒక నిదర్శనమని అన్నారు .సామర్థ్య పెంపుదల, సాంకేతిక సహకారం వంటి కార్యక్రమాల ద్వారా భాగస్వామ్య దేశాలతో అణు పరిజ్ఞానాన్ని పంచుకుంటూ IAEAకు భారత్ నిరంతరం తోడ్పాటునందిస్తోందని పురందేశ్వరి వెల్లడించారు. శాంతియుత అణుశక్తి వినియోగంలో ప్రపంచ దేశాలకు అండగా నిలుస్తామని ఆమె పునరుద్ఘాటించారు. వృథాగా పోతున్న వరద జలాలను మిడ్ మానేరు , లోయర్ మానేరు గేట్లు ఎత్తి వేల టీఎంసీల నీటిని నదిలోకి నీరు వదులుతున్నారని ఆరోపించారు.తక్కువ ఖర్చుతో మల్లన్న సాగర్‌ను నింపుకునే అవకాశం ఉన్నా సర్కార్ ఆ ప్రయత్నం చేయడం లేదన్నారు.

శ్రీచక్ర
శుక్రవారం 31- 10 - 2025

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవినీతి నిర్మూలనపై అవగాహన.



**రామచంద్రపురం, అక్టోబర్ 30( శ్రీచక్ర)** రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రామకృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు "అవినీతి నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు గురువారం ఈసందర్భంగా అవినీతి , దాని నిర్మూలన చర్యల కోసం పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్యక్రమ కన్వీనర్ కే .రవిబాబు పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మజ , డాక్టర్ ఎన్ .శ్రీనివాస్, డాక్టర్ ఎన్వి. రమణ, బి.రవికుమార్ ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుఫాన్ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం, నిత్య అవసర సరుకులు పంపిణీ



**జీలుగుమిల్లి అక్టోబర్ 30 (శ్రీ చక్ర)** పోలవరం నియోజకవర్గంలో మొంథా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న సంచారజాతుల కుటుంబాలకు సహాయక చర్యలలో భాగంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్వయంగా సహాయం అందించారు. తుఫాన్ వల్ల దెబ్బతిన్న కుటుంబాలకు ఆయన ప్రతి కుటుంబానికి రూ.3,000 ఆర్థిక సాయం, 25 కిలోల బియ్యం, కిలో పప్పు, కిలో నూనె మరియు ఇతర అవసరమైన రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ తుఫాన్ బాధితులకు కూటమి ప్రభుత్వం చేయూతగా నిలుస్తోంది. ప్రజలతోపాటు ప్రజల కోసం కృషి చేయడం మాకు గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.వి. రమణ, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము,టి.నర్సాపురం మండల అధ్యక్షులు అడపా నాగరాజు,టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, కూటమి నాయకులు బండార అనిల్ కుమార్, పానుగంటి శ్రీనివాస్, సర్పంచ్ చిర్రి జగదాంబ, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, తాటియగలగూడెం సర్పంచ్ మనం రాంబాబు, రాయి సుబ్బారావు, జిలుగుమిల్లి తహసిల్దార్ ఉదయ్, టీ. నర్సాపురం తాసిల్దార్ సాయి బాబా, ఇతర అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## హాసన్ బాధ లో తుఫాన్ కునేలనంటిన వరిచేలు పరిశీలన.





**రామచంద్రపురం, అక్టోబర్ 30( శ్రీచక్ర)** రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో గ్రామ రెవిన్యూ అధికారి నరహరశెట్టి సత్తిబాబు,పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, ఉద్యావన సహాయకారిణి గీతాశ్రీ,వార్డు సభ్యులు వీరబాబు, పాండురంగారావు,రెవిన్యూ సిబ్బంది తదితరులుతో కలిసి మొంథా తుఫాన్ వలన నీటమునిగి పాడైన గ్రామ పరిధిలో పంటపొలాలను రాష్ట్ర ఎన్.డి.ఏ.కూటమి ప్రభుత్వం,వ్యవసాయ శాఖ వారి ఆదేశానుసారం పరిశీలించారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందని,తదనుగుణంగాస్థానిక ఎంఎల్ఏ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారని కావున రైతులు ఆందోళన చెందనవసరం లేదని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు స్థానిక రైతులు,కౌలుదారులకు తెలియజేశారు.పంట నష్టపోయిన రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బంది సూచన మేరకు మీ పొలానికి సంబంధిత ఆధార కాపీలతో రైతు సేవాకేంద్రం వద్ద సంప్రదించాలని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కౌలు రైతులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత, రక్షణే ధ్యేయంగా విజిబుల్ పోలీసింగ్

### ముమ్మరంగా వాహనాల తనిఖీలు





**కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర):** జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూలు పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. గురువారం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహన చోదకులు ట్రిపుల్ రైడింగ్, వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు లేనివారిని, వాహన సంబంధిత రికార్డులు లేనివారిని, సెల్ ఫోన్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి, రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు గురించి అవగాహన చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తల సూచనలు చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా ఉంటున్నాం



### .సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్

**కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర):** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో 5 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. చెలిమిల అభినయ్ కుమార్ 80,833, రంగమ్మ కు 1,20,000, పద్మావతికి 12,300, జె. విలియం కుమార్ 30,541, అల్లూరి సరస్వతికి 1,22,220ల చెక్కులు అందించారు. ఆపద సమయంలో కర్నూలు నియోజకవర్గ ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేద ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా సీఎం చంద్రబాబు నాయుడు చూసుకుంటున్నారని ఆయన అన్నారు. మాటిచ్చిన విధంగా సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఇక చెక్కులు అందుకున్న వారు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి టీజీ భరత్ ల మేలు మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రతిమాసము ఒక సందేశమే

### శివరామాలయంలో ప్రారంభమైన ధార్మిక సప్తాహం

### పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత





**కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర):** మానవజన్మను చరితార్థం చేసుకొనుటకు ప్రతి మాసము ఒక సందేశమేనని, ప్రతి మనిషికి నియమనిష్ఠలు ఎంతో అవసరమని, మానవుడు బుద్ధిజీవిగా జీవించాలంటే సత్సంగత్వం ఎంతో అవసరమని, ప్రతి మానవుడు తనశక్తికొలది దానధర్మాది క్రతువులు నిర్వహించాలని పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితమ్మ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని మాధవనగర్ లోని శ్రీశివరామాలయం నందు ధార్మిక సప్తాహాన్ని వారు జ్యోతి ప్రజ్వలనచేసి ప్రవచించారు. మొదటిరోజు ప్రవచనంలో భాగంగా డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని కార్తిక మాస విశిష్టత, దీప, దాన, ఉపవాస మహిమలను గురించి సోదాహరణంగా వివరించి భక్తులను ఆలోచింపచేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జి.శేషాచలం, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, బాలాజీ సేవాట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వేమారెడ్డి ధనంజయరెడ్డి, వార్డు ఇన్చార్జి రఘునాథ్ రెడ్డి, జనార్ధన రెడ్డి, తితిదే హిందూ ధర్మ ప్రచారమండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## నూతన వరి వంగడాలపై రైతులు దృష్టి సారించాలి.

### మొంథా తుఫాన్ ప్రభావంతో రైతులకు 80 శాతం నష్టం.
### ప్రకృతి వైపరీత్యాలు తట్టుకునే వంగడాల ఎంచుకోవాలి
### జూన్లో వరినాట్లు వేస్తే రబీలో ఇబ్బందులు తగ్గుతాయి.
### మొంథా తుఫాన్తో రైతులకు అపార నష్టం .
### మార్టేరు వరి పరిశోధన కేంద్ర డైరెక్టర్ సత్యనారాయణ.





**కాజులూరు, అక్టోబర్ 30( శ్రీచక్ర)** ప్రతి రైతు నూతన వరి వంగడాలపై దృష్టి సారించి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సేద్యం చేయాలని మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్ర డైరెక్టర్ పీఎం సత్యనారాయణ కోరారు. ఈమేరకు గురువారం కాజులూరు మండల పరిధిలో మొంథాతుఫాన్ కారణంగా నేలనంటిన వరిచేలను నామవానిపాలెం ,కోలంక గ్రామాల్లో కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎన్.విజయ కుమార్, మార్టేరు , పెద్దాపురం వరి పరిశోధన కేంద్రాల సైంటిస్టులతో కలిసి సంయుక్తంగా పరిశీలించారు. ఈసందర్భంగా మార్టేరు వరి పరిశోధన కేంద్ర డైరెక్టర్ సత్యనారాయణ స్థానిక రైతులతో మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావంతో రైతులకు అపారం నష్టం కలిగిందని అన్నారు. ఉభయగోదారి ప్రాంతాల్లో వరి అధిక దిగుబడిన సాధించే అవకాశం ఉందని అయితే వాతావరణ పరిస్థితులు తట్టుకునే వరి వంగడాలను తాము అందిస్తున్నామని పేర్కొన్నారు.గోదావరి కృష్ణా డెల్టాలో సుమారు ఐదు లక్షల 50వేల ఎకరాలలో నూతనంగా రూపొందించిన ఎంటియు 1318 రకాన్ని సాగు చేస్తున్నారన్నారు. ఉభయగోదావరి జిల్లాలో అధికంగా స్వర్ణ రకాల సాగు చేయడం వల్ల ప్రస్తుతం గింజ తోడుకునే దశలో ఉండడంతో అకాల వర్షాల కారణంగా కొద్ది రోజుల్లోనే పంట చేతికి వచ్చే సమయానికి తుఫాన్ ప్రభావంతో వరిచేలు నేలమట్టం అయ్యాయని అన్నారు.దీంతో సుమారు 75 శాతం నుండి 80 శాతం వరకు నష్టం కలిగిందన్నారు. స్థానిక అధికారులు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు వ్యవసాయ శాఖ కమిషనర్ సంయుక్తంగా రైతులకు అధిక ఆదాయం ఇచ్చే సన్న రకాలపై దృష్టి సారించి నూతన వంగడాల సృష్టించాలని కోరారన్నారు. ఈ ప్రాంతంలో అధిక దిగుబడిన సాధించే అవకాశం ఉందని ప్రతి రైతు నూతన వంగడాలపై దృష్టి సాధించి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సేద్యం చేయాలన్నారు. ప్రస్తుతం రైతులు ప్రకృతి వైపరీత్యాలుతో అధికంగా నష్టపోతున్నారన్నారు. ఈ ప్రకృతి వైపరీత్యాల నుండి తప్పించుకోవడానికి ప్రతి రైతు జూన్ నెలలో ఖరీఫ్ పనులు ప్రారంభించినట్లయితే నవంబర్ నెలలో కోతలు పూర్తవుతాయన్నారు. తదనంతరం రబీలో ఇబ్బందులు తగ్గుతాయని రైతులకు సూచించారు. ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలు తట్టుకునే విత్తనాలను ఎంచుకోవాలని ఈసందర్భంగా సూచించారు.ఈ పరిశీలనలో మార్టేరు వరి పరిశోధన కేంద్ర డాక్టర్ శ్రీనివాస్ , వరి పరిశోధన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గిరిజా రాణి, డాక్టర్ దయల్ ప్రసాద్ బాబు , డాక్టర్ సీతారాం శర్మ , డాక్టర్ రామభద్రరాజు , డాక్టర్ సుధీర్ కుమార్ కరప ఏడిఏ బాబురావు మండల వ్యవసాయ అధికారి అశోక్ ,జనసేన పార్టీ కాజులూరు మండల అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సహకార సంఘం అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు,కోటిపల్లి డిసి దాట్ల విజయ గోపాలరాజు మాజీ సహకార సంఘాల అధ్యక్షులు దంతులూరి వెంకట నరసింహ రాజు భూపతి రాజు రామచంద్ర రాజు , పలువురు రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా రామచంద్రపురం పట్టణాభివృద్ధి జరగాలి.




### మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు సిఫార్స్
### పట్టణంలో కుక్కలను నిర్మూలించాలి.



**రామచంద్రపురం, అక్టోబర్ 30( శ్రీచక్ర)** రాజకీయాలకు అతీతంగా రామచంద్రపురం పట్టణాభివృద్ధి జరగాలని పలువురు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు కోరారు.ఈమేరకు గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో స్థానిక ఎమ్మెల్యే,మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలతో ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం పట్టణంలో 1వ వార్డు నుండి 28వ వార్డులలో స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రాజకీయాలకతీతంగా రామచంద్రపురం పట్టణంలో ప్రతివార్డు అభివృద్ధి చెందాలని,ప్రతి వార్డుకు సంబంధించి పలు అభివృద్ధి పనులకు సిఫార్స్ చేసారు. ఈ అంశాన్ని కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు .ముఖ్యంగా ఈసమావేశంలో జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణంలో జరిగిన అవకతవకలు గురించి,పలువురు కౌన్సిలర్స్ ఈసందర్భంగా సభదృష్టికి తీసుకోచ్చారు.ప్రతి లబ్ధిదారునికి పూర్తి న్యాయం జరిగే వరకు,హౌసింగ్ డిఇ తో పాటు మున్సిపల్ కమిషనర్ రాజు కూడా బాధ్యత తీసుకుని లబ్ధిదారులకు, న్యాయం జరిగేలాగా కృషి చేయాలని ఈసందర్భంగా పలువురు కౌన్సిలర్స్ కోరారు .అదేవిధంగా పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కుక్కల విషయంలో సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం వాటిని నిర్మూలించే కార్యక్రమం చేపట్టాలని సమావేశంలో కౌన్సిలర్లు కోరారు..

## మ్యాట్రిమోనియల్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర):** ఇటీవలి కాలంలో వివాహ సంబంధిత వెబ్‌సైట్లు, మొబైల్ యాప్స్ మరియు సోషల్ మీడియా వేదికల ద్వారా పెరుగుతున్న మ్యాట్రిమోనియల్ మోసాలు కర్నూలు పోలీసుల దృష్టికి వచ్చాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ప్రేమ, పెళ్లి పేరుతో వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారం పొందే నేరగాళ్లు అమాయకుల నమ్మకాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. మోసగాళ్ల మోసపూరిత పద్ధతులు: నకిలీ పేర్లతో, ఆకర్షణీయమైన ఫోటోలతో మ్యాట్రిమోనియల్ ప్రొఫైళ్లు సృష్టించడం. విదేశాల్లో ఉన్నట్లు చెప్పడం, అత్యవసర పరిస్థితుల్లో డబ్బు అవసరం అని చెప్పడం. పెళ్లికి ముందే భారీ మొత్తంలో డబ్బు డిమాండ్ చేయడం.సంబంధాన్ని నమ్మకంగా తీర్చిదిద్దిన తర్వాత వ్యక్తిగత సమాచారం/ఐడి వివరాలు సేకరించడం. ప్రజలకు జిల్లా ఎస్పీ సూచనలు: వివాహ సంబంధాల విషయంలో పూర్తి అప్రమత్తత అవసరం. డబ్బు లేదా వ్యక్తిగత వివరాలు ఇచ్చేముందు ఆ వ్యక్తి విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించండి. సంబంధిత వ్యక్తి వివరాలను కుటుంబ సభ్యులతో పంచుకుని చర్చించండి.ఏవైనా అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. నకిలీ ప్రొఫైళ్లను చూసినపుడు వాటిని మ్యాట్రిమోనియల్ సైట్లకు రిపోర్ట్ చేయండి. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930 ఆన్‌లైన్ ఫిర్యాదు కోసం: % w w w.cybercrime.gov.in% సంప్రదించాల్సిన ఆఫీస్: కర్నూలు డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ ఈ తరహా మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## రహదారి విస్తరణకు సహకరించండి

### రహదారి విస్తరణ బాధితులతో రాష్ట్ర మంత్రి టీజీ భరత్
### కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ
### భూమి, భవనాలు కోల్పోయే బాధితులకు నష్టపరిహారం





**కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర):** నగరంలోని కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టే రహదారి విస్తరణకు భూమి, భవన యజమానులు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. గురువారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి రహదారి విస్తరణ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని, దాన్ని తగ్గించేందుకు రహదారి విస్తరణ అవసరం ఉందన్నారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందని, బాధితులందరూ సహకరిస్తే పనులు వేగంగా పూర్తి చేయగలమని తెలిపారు. మొత్తం 180 పైగా ఆస్తులు విస్తరణలో ప్రభావితమవుతున్నాయని, ప్రస్తుతం ఉన్న రహదారిని 50 అడుగుల వరకు విస్తరించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో 175 మీటర్ల వరకు విస్తరణ పనులు చేపడుతున్నామని వివరించారు. ఆస్తి కోల్పోయే బాధితులకు ఆస్తి విలువకు నాలుగు రెట్లు విలువైన టిడిఆర్ బాండ్‌లు జారీ చేస్తామని, భవనాల నష్టం విషయంలో ఆర్అండ్‌బి శాఖ తరపున నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. పూర్తిగా ఆస్తి కోల్పోయే వారికి నగర పరిధిలోనే ప్రత్యామ్నాయ స్థల కేటాయింపు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, కార్పొరేటర్లు పరమేష్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలి

### నాబార్డు ద్వారా ఆర్ ఐ డి ఎఫ్ నిధులు వినియోగించుకోవాలి
### స్టాండ్ అప్ ఇండియా పథకంపై అవగాహన కల్పించాలి
### మహిళలకు స్వయం ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర):** జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 3 రోజుల పాటు 91 శాఖల అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా గురువారం వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్, సెరి కల్చర్, మార్కెటింగ్, పశు సంవర్ధక, డిఆర్డీఏ, మెప్మా, నాబార్డు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ, మండల స్పెషల్ అధికారులు వారికి కేటాయించిన మండలాలకు వెళ్లిన సమయంలో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాల్సి ఉంటుందని, అందువల్ల అన్ని శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, పథకాల గురించి సంపూర్ణ అవగాహన ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతోందన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ లకు సంబంధించి రైతులకు నష్టం రాకుండా పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు... రైతులు ఒకే పంట మీద ఆధారపడకుండా 2, 3 రకాల పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కేవలం పంట మీదే ఆధారపడడం కాకుండా గొర్రెలు, మేకలు, పాడి పశువులను కూడా పెంచుకునేలా రైతులను ప్రోత్సహించేలా పశు సంవర్ధక శాఖ, ఎల్డిఎం, డిఆర్డీఏ అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విత్తనాలు, నూతన సాంకేతికత, ఎరువులు, పురుగుమందుల వినియోగం తదితర అంశాల గురించి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు వివరించాలన్నారు. బత్తాయి, నిమ్మ, దానిమ్మ తదితర ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ను పెంచాలన్నారు. ఆయిల్ పామ్ సాగు ను కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సంఖ్యను మరింత పెంచి, ద్వారా రైతులకు ఆదాయం పొందేలా విస్తృతంగా కార్యక్రమాలను చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో పాలు, గుడ్ల ఉత్పత్తి కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. నాబార్డు ద్వారా రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ నిధులను వినియోగించుకునేలా ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానంగా చెక్ డ్యాములు, మార్కెట్ యార్డ్ లో మౌలిక వసతులు, కోల్డ్ స్టోరేజీలు తదితర నిర్మాణాలకు ఈ నిధులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్టాండ్ అప్ ఇండియా పథకంపై అవగాహన కల్పించి, ఎస్సీ ఎస్టీ, మహిళలకు రుణాల మంజూరు చేసేలా తగిన చ ం య ల ు తీ న ు కో వా ల ని క లె క్ట ర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. చేనేతలకు ఇచ్చే ముద్ర రుణాలను మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. సి సి ఆర్ సి కార్డు లు ఉన్న వారికి రుణాలు ఇప్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డీఆర్డీఏ, మెప్మా ల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు మంజూరు చేయించి స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎల్ డి ఎం రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు..

# ప్రతిమాసము ఒక సందేశమే

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

### నందికొట్కూరులో ప్రారంభమైన ధార్మిక సప్తాహం

**నందికొట్కూరు, అక్టోబర్ 30 (శ్రీచక్ర):** మానవజన్మను చరితార్థం చేసుకొనుటకు ప్రతి మాసము ఒక సందేశమేనని, ప్రతి మనిషికి నియమనిష్టలు ఎంతో అవసరమని, మానవుడు బుద్ధిజీవిగా జీవించాలంటే సత్సంగత్వం ఎంతో అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని నందికొట్కూరు కోటవీధిలోని శ్రీ వీరభద్ర భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు ధార్మిక సప్తాహాన్ని వారు ప్రారంభించారు. మొదటిరోజు ప్రవచనంలో భాగంగా డమామ్ జగదీశ్ కార్తిక మాస విశిష్టత, దీప, దాన, ఉపవాస మహిమలను



గురించి సోదాహరణంగా వివరించి భక్తులను ఆలోచింపజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం నందికొట్కూరు ప్రజల యొక్క సుకృతమని, కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమానికి స్కాలర్స్ విద్యాసంస్థల అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో తితిదే హిందూ ధర్మ ప్రచారమండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, సాయిరాం విద్యాసంస్థల అధినేత పల్లాసుధాకర్ రెడ్డి, వ్యాపారవేత్త మాకాశేషయ్య, కార్పొరేటర్ వీరబొమ్మ రూపాశ్రీనివాస్, మహిళా మండలి సభ్యులు పార్వతమ్మ, వరలక్ష్మి, రజిని, లక్ష్మీదేవి, శారదమ్మ, అర్చకులు శేఖర్, ఎస్. చక్రధర్, మాకా గిరిధర్ బాబు, శరత్ కుమార్ పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ అధ్యక్షుడు సుబ్బారావు, కార్యదర్శి శరత్ కుమార్, రమేశ్ రెడ్డి, ప్రిన్సిపల్ వై.వెంకటేశ్వర్లుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ నాటికి మున్సిపల్ భవనం పూర్తి చేయాలి

### నూతన కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి టీజీ భరత్

**కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర):** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నూతన కార్యాలయ నిర్మాణ పనులను కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత మున్సిపల్ కార్యాలయం చిన్నదిగా, ఇరుకుగా ఉన్నందువల్ల పరిపాలనా సౌకర్యాన్ని మెరుగుపరుచేందుకు, ప్రజలకు మరింత మెరుగ్గా సేవలు అందించేందుకు కొత్త భవనం తక్షణం పూర్తి చేయాల్సిన అవసరముందని మంత్రి చెప్పారు. రూ.28 కోట్లతో ఈ భవనాన్ని చేపడుతున్నామని, సుమారు 50% పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. భవనం 3 అంతస్తులుగా ఉండగా, పూర్తి విస్తీర్ణం సుమారు 3.12 ఎకరాలు ఉందన్నారు. ఇటీవలే తొలి బిల్లులు మంజూరు చేయించానని, ఇక పనులలో ఆలస్యం జరగకుండా వీలైనంత వేగంగా పనులను పూర్తి చేస్తామన్నారు. కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ .. పెరిగిన జనాభాకు



అనుగుణంగా పాత కార్యాలయం లేనందువల్ల నూతన కార్యాలయాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాసౌకర్య దృష్టిలో పెట్టుకొని నిర్మాణ పనులను నాణ్యతతో వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామన్నారు. అలాగే పాత మున్సిపల్ కార్యాలయాన్ని త్వరలో వెంకటరమణ కాలనీ వద్ద ఉన్న ఫ్రైడ్ ప్లాజాకు తరలించి పాత భవనాన్ని కూల్చడం



జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, టిపిఈ ఖాసిం వలి, కార్పొరేటర్ కురబ పరమేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో గుండ్ల కమ్మ కాలువను అడ్డంకులు తొలగించిన మున్సిపల్ సిబ్బంది

## మునిసిపల్ కమిషనర్ డి వి ఎస్

### నారాయణ రావు అభినందించిన ప్రజలు

**మార్కాపురం అక్టోబర్ 30 శ్రీ చక్ర:** మార్కాపురం పట్టణ నడిబొడ్డున ఉన్న ఇరిగేషన్ సప్లై ఛానల్ ఇరువైపులా పిచ్చి చెట్లు మొలిసి మహావృక్షాలుగా తయారై మార్కాపురానికే తలమానికమైన చెరువునకు నీటిని సరఫరా చేయడంలో పలు ఆటంకాలు ఎదురవుతుండగా నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఉదయం పట్టణంలో సుడిగాలి పర్యటన చేసి సదరు కాలువలో ఉన్న పిచ్చి చెట్లను చూసి చలించి వెంటనే కమిషనర్ శ్రీ డివిఎస్ నారాయణరావు కి సదరు సప్లై ఛానల్ లోని చెట్లను ఎలాగైనా తొలగించి మార్కాపురం చెరువుకు సప్లై ఛానల్ ద్వారా నీటి సరఫరా సక్రమముగా జరుగుటకు తగు చర్యలు తీసుకోని మార్కాపురం పట్టణంలో రాబోయే రెండు మూడు సంవత్సరముల కాలానికి భూగర్భ జలాలు పెంపొందించుటకు మీ సహాయ సహకారాలు అవసరమని తెలియజేసినారు అందుకు స్పందించిన





మున్సిపల్ కమిషనర్ వారు పురపాలక సంఘమునకు చెందిన శానిటేషన్ సిబ్బంది మరియు నీటి సరఫరా సిబ్బందిని రంగంలోకి దించి ఆగమేఘాలపై కేవలం గంటల వ్యవధిలోనే సబ్ కలెక్టర్ వారి కార్యాలయం నుండి చెరువు కట్ట వరకు పిచ్చిచెట్లుగా ఉన్న మహావృక్షములను తొలగించి మార్కాపురం చెరువునకు ఇరిగేషన్ సప్లై ఛానల్ ద్వారా నీటి సరఫరా సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు ఈ మహత్తర కార్యక్రమమును కల్లారా చూసిననియోజకవర్గశాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కమిషనర్శ్రీడివిఎస్నారాయణరావు నిభుజంతట్టిశభాష్అనిప్రోత్సహించారు అలాగే పట్టణ ప్రజలు కమిషనర్ శ్రీడివిఎస్ నారాయణరావు ని మున్సిపల్ శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ సిబ్బందిని ప్రజలు అభినందనలు తెలియజేశారు

# మొందా తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలను శాస్త్రవేత్తల పరిశీలన:

### హార్ట్ కల్చర్ ఆఫీసర్ రమేష్ దాసు వెల్లడి



**మార్కాపురం అక్టోబర్ 30 శ్రీ చక్ర:** మార్కాపురం మండలంలోని నికరంపల్లిచింతగుంట్ల ,తిప్పాయపాలెం గ్రామంలో దెబ్బతిన్న మిరప పంటలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి నుండి వచ్చిన డాక్టర్. జి. రమేష్ ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ 60- నుండి 80 రోజుల మిరప పంట పూత మరియు కాయ దశలో ఉంది, ఈ తుఫానుకు కురిసిన వర్షానికి పొలంలో అంతా వర్షపు నీరు నిలబడి ఉంది, దీనివలన , మిరప పైరు అంతా దెబ్బతినే పరిస్థితి ఉంది. కొమ్మ మరియు కాయ కుళ్ళు వచ్చే అవకాశంఉంది, వీటి నివారణకు శిలేంద్ర నాశనం కాపర్ ఆక్సి క్లోరైడ్‌లి ఒక లీటర్ నీటికి 3 గ్రాములు మరియు19:19:19, 5%స్త్రత్తుఎం%చొప్పున మొక్కపైపాటికి పిచ్చికారి చేసుకోవాలి.అని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఏడిఏ బాలాజీ నాయక్ గారు మార్కాపురం మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జి బాయి, తర్లపాడు మండల వ్యవసాయ అధికారిని పి జ్యోష్ణ దేవి , రైతు సోదరులు పాల్గొన్నారు. ఉద్యాన అధికారిగామాపరిశీలనలో ఈవర్షానికితిప్పాయపాలెం,మాలవంతెనపాడు ఈ రెండు ఊర్లలో ఎక్కువగా 500 ఎకరాలు ప్రాథమిక అంచనా వేసి పై అధికారులకు పంపించడం జరిగినది తుది నివేదిక త్వరలోనే పరిశీలించి రైతులకు తగు న్యాయం చేయగలమని ఆర్టికల్చర్ ఆఫీసర్ రమేష్ దాసు తెలిపారు

# డాక్టర్ షేక్ మహబూబ్ వలి.కి

### బాలీవుడ్ యాక్టర్ అలీ ఖాన్ చేతులు మీదుగా అవార్డు ప్రదానం

### అస్సాం విధాన సభా డిప్యూటీ స్పీకర్ శ్రీ నోమల్ మూమెన్

**మార్కాపురం అక్టోబర్ 30 శ్రీ చక్ర:** మార్కాపురం అటల్ భారత్ గౌరవ్ పురస్కారం అందుకున్న వై ఎస్ ఎస్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి.ఇ అవార్డులను అస్సాం విధాన సభా డిప్యూటీ స్పీకర్ శ్రీ నోమల్ మూమెన్, అస్సాం ఎక్స్ఛేంజ్ మినిస్టర్ అతుల్ బోర మరియు బాలీవుడ్ యాక్టర్ అలీ ఖాన్ అవార్డు ను ప్రదానం చేశారు. ఈ అవార్డు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి గౌరవవర్ధంగా ప్రధానం చేశారు. ఈ అవార్డును డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిని సామాజిక సేవ రంగంలో అవార్డును ప్రధానం చేశారు.అస్సాం లోనీ గౌహతి నగరంలోనీ నార్త్ ఈష్టన్ డౌలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ జరిగింది. ఈ నెలల్లో డాక్టర్ షేక్ మహబూబ్ వలి అందుకున్న 6వ అవార్డు. డిల్లీ లో గాంధీ పీస్ ఇంటర్ నేషన్ అవార్డు.బెంగుళూరు లొ కర్ణాటక అచీవీర్ అవార్డు.కోయంబత్తూరు లో ఎవరెస్ట్ అవార్డు.బెంగుళూరు లో ఇండియా అచీవ్వార్ అవార్డు. విజయవాడ లో కాంపెయిన్షిప్ కమ్యూనిటీ చెంగేమకెకెర్ అవార్డు. ఇప్పుడు గౌహతి లో అటల్ భారత్ గౌరవ్ పురస్కారం.



# తుఫాన్ కారణంగా దెబ్బతిన్న కుటుంబానికి ఆర్థిక సాయం నిత్యవసర సరుకులు అందజేసిన


### బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా

### రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా

**మార్కాపురం అక్టోబర్ 30 శ్రీ చక్ర:** మార్కాపురం పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో నివసిస్తున్న బత్తుల తిరుపతయ్య ఇల్లు తుఫాన్ కారణంగా ఇల్లు కూలిపోయి ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి బిజెపి మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షురాలు షేక్ షబానా నేను సైతం అంటూ తన వంతు సహకారంగా నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకుల తో పాటు ఆర్థిక సహాయాన్ని చేశారు. ఆ వార్డులోని కౌన్సిలర్ హర్షిత బాబీలు సోషల్ మీడియాలో చేసిన పోస్టులు షేక్ షబానా దృష్టికి రాగా స్పందించిన షబానా తన వంతు సహకారం అందించడంతో స్థానిక ప్రజలు ఆమెను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి హౌసింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు త్వరలో వారికి నూతన గృహాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు ఈ సందర్భంగా కౌన్సిలర్ హర్షిత బా బి మాట్లాడుతూ సేవ దృక్పథంతో ముందుకు దూసుకెళ్తున్న షేక్ షబానా ఆ కుటుంబానికి చేసిన సహాయం అభినందనీయమని, ఆ పేద కుటుంబానికి ప్రభుత్వం నుండి అందవలసిన సహాయాన్ని అందే విధంగా కృషి చేస్తున్నామని బాబి తెలిపారు. అదేవిధంగా ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర సరుకులు అందించిన షేక్ షబానాకు వార్డు కౌన్సిలర్, ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈమె వెంట 16వార్డ్ ఇన్చార్జ్ చల్లగాలి విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.



# రెడ్డి సంఘం గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల



**మార్కాపురం అక్టోబర్ 30 శ్రీ చక్ర:** మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నవంబర్ 9 వ తారీకు జరగబోవు రెడ్డి కార్తీక వనభోజనాల గోడపత్రిక మరియు కరపత్రములు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ రేపు 9వ తారీఖు జరగబోయే కార్తీక మాసంలో జరుగు కార్తీక వనభోజనాలకు పట్టణ రెడ్డి బంధువులు పరిసర గ్రామ ప్రాంత రెడ్డిబంధువులందరూకార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పేసి తెలియజేశారు ఈ కార్యక్రమంలో నీటి సంఘము అధ్యక్షులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, నూనె శ్రీకాంత్ రెడ్డి, మోర వెంకటరెడ్డి ,గుంటక వెంకటేశ్వర్ రెడ్డి, రెడ్డి సంఘం కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి ,కర్ణ నరసింహారెడ్డి ,వెన్న వెంకట రెడ్డి, తిరుమల రెడ్డి రామిరెడ్డి ,గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, కందుల లక్ష్మిరెడ్డి ,చదలవాడ రామి రెడ్డి ,కొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి మరియు రెడ్డి సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది

## బస్సు ప్రమాద దుర్ఘటనలో మరణించిన , గాయపడిన వారికి రూ. 40 లక్షలు ఆర్థిక సాయం అందించిన వేమూరి కావేరి ట్రావెల్స్ యాజమాన్యం



**కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర):** ఈ నెల 24వ తేదీన చిన్నటేకూరు సమీపంలో జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటన బాధితులకు కావేరి ట్రావెల్స్ యాజమాన్యం రూ.40 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో కావేరి ట్రావెల్స్ ప్రతినిధులు మంత్రి టి.జి భరత్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్ ,జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సమక్షంలో బస్సు దుర్ఘటనలో మరణించిన మరియు గాయపడిన వారికి చెక్కు రూపంలో మంత్రికి అందజేశారు. చిన్నటేకూరు సమీపంలో ఈ నెల 24 న జరిగిన కావేరీ బస్సు దుర్ఘటన లో మరణించిన వారికి రెండు లక్షల రూపాయల చొప్పున 17 మంది పెద్దవారు , ఇద్దరు చిన్న పిల్లలు మొత్తం 19 మందికి రూ.38 లక్షలు , తీవ్రంగా గాయపడిన నలుగురు కి రూ.50 వేల చొప్పున మొత్తం 2 రెండు లక్షలు మొత్తం రూ.40 లక్షల చెక్కును అందచేశారు.

# నగర పౌరుల అరచేతిలో నగరపాలక సేవలు

### ప్రతి ఒక్కరూ పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి


### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర):** నగర పౌరులు అరచేతిలో నగరపాలక సేవలు పొందవచ్చని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరాలు, పట్టణాల ప్రజల సౌకర్యార్థం, స్థానిక సమస్యలకు సులువుగా పరిష్కారం పొందేందుకు వీలుగా 'పురమిత్ర' యాప్‌ను రూపొందించిందని తెలిపారు. నగరపాలకకు సంబంధించిన సమస్త సేవలను కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, సులువుగా 'పురమిత్ర'లోనే సకల సేవలు పొందవచ్చని పేర్కొన్నారు.తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇళ్లలో చెత్త సేకరణ, ఇంటి పన్ను చెల్లింపు, ప్రజారోగ్యం, దోమలు, కుక్కల బెడద, రహదారులపై గుంతలు వంటి మొత్తం 119 రకాల సేవలు పురమిత్ర యాప్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దీనిని ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని, అని టైప్ చేస్తే యాప్ లభిస్తుందని తెలిపారు. ఫిర్యాదులను టైప్ రూపంలోనూ లేదా వాయిస్ రూపంలోనూ పంపేందుకు అవకాశం ఉందని, సమస్య ఫోటో తీసి జతచేస్తే అది ఆటోమేటిక్‌గా ఏఐ సాంకేతికత ద్వారా సంబంధిత ప్రాంతానికి చెందిన అధికారికి చేరుతుందని వివరించారు. ఈ యాప్‌ను పౌరులందరు వెంటనే డౌన్లోడ్ చేసుకుని నగరపాలక సేవలు సులువుగా పొందాలని కమిషనర్ పిలుపునిచ్చారు. పరిశుభ్రత, తాగునీరు, లైటింగ్, డ్రైనేజీ సమస్యలు, రోడ్లపై గుంతలు వంటి అంశాలను ఈ యాప్ ద్వారా తెలియజేస్తే మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

# నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్యాదపూర్వకంగా కలిసిన

### రజక సేవా సంఘం రెండు రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్



**మార్కాపురం అక్టోబర్ 30 శ్రీచక్ర:** మార్కాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శివశంకర్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీ బీసీ ఉద్యోగలు ఉపాధ్యాయ, పెన్షనర్స్ జేఏసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ దేవలూటిశంకర్బేటిఅయిఉద్యోగుల సమస్యలప చర్చించారు. ఏపీనోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది..బీసీఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్స్ కు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల చర్చించడం జరిగింది. పై విషయాలపైచర్చించిన అనంతరం స్థానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె ఇవ్వడం జరిగింది వారితో హామీ పలువురు ఈ సమావేశంలో ఉపాధ్యాయు లో.ఈ పాల్గొనడం జరిగింది.

# తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వమే ఆదుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మార్కాపురం పట్టణ అధ్యక్షుడు.సయ్యద్ ఇమ్రాన్..

**మార్కాపురం అక్టోబర్ 30 శ్రీచక్ర:** మార్కాపురం.మొంథాతుఫాన్ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరిని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మార్కాపురం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్ గురువారం న ఒక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో గుండ్లకమ్మ వాగు ఉధృతంగా ప్రవహించి ప్రజలకు ఇబ్బందులను కలగజేసిందనితెలిపారు..పోలీస్,రెవిన్యూ, విద్యుత్ శాఖ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించి తుఫాన్ నష్టాన్ని తగ్గించుటకు ప్రయత్నం చేశారన్నారు..తుఫాన్ ప్రభావంతో గత కొద్ది రోజుల నుండి పేదలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనితెలిపారు..అటువంటివారిని ప్రభుత్వం ఆదుకోవాలని వారికి నిత్యవసర సరుకులు అందజేయాలని కోరారు.. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకొని వారికి ప్రభుత్వం సహకరించాలని తెలిపారు.



# చెరుకులవారివివహమహొత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం అక్టోబర్ 30 శ్రీ చక్ర:** మార్కాపురం తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లె గ్రామంలో చెరుకుల వెంకటరెడ్డి,సీతమ్మకుమారుడు వివహ మహొత్సవానికి హాజరుఅయి నూతనవధూవరులు అయిన వేమారెడ్డి,నందీశ్వరి ను ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

## మన కాలేజ్ మన బాధ్య మన హాస్పిటల్. మన ఆరోగ్యం




**మార్కాపురం అక్టోబర్ 30 శ్రీ చక్ర:** మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ వైయస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటీకరణకు నిరసనగా,ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బుచ్చపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశాల ప్రకారం మరియుమార్కాపురంనియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మరియు గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నరాంబాబు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని 21వ బ్లాక్‌లో నిర్వహించబడింది. ప్రకాశం జిల్లా ప్రజలారా మన కాలేజ్ మన గర్వం, మన హాస్పిటల్ మన ఆరోగ్యం! వాటిని కాపాడడం మనందరి బాధ్యత నాలి కొండయ్య యాదవ్ కార్యదర్శి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ప్రకాశం జిల్లా

## పేటీఎంలో భారీ లేఆఫ్స్, 6300 మంది ఉద్యోగులను
## ఇంటికి సాగనంపుతున్న 97 కమ్యూనికేషన్, ఆర్థిక మాంద్య భయాలే కారణం

పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపుల ద్వారా గణనీయమైన వ్యయ సామర్థ్యాలను సాధించాలనే కంపెనీ ప్రణాళికలపై సూచన చేశారు.నాల్గవ త్రైమాసికంలో కంపెనీ నికర నష్టం రూ. 550 కోట్లకు ప్రతిస్పందనగా ఈ వ్యూహాత్మక చర్య తీసుకోబడింది. తొలగింపుల యొక్క ప్రత్యేకతలు, ప్రభావితం చేయబడిన ఉద్యోగుల సంఖ్య, సమయంతో సహా, బహిర్గతం చేయనప్పటికీ, కంపెనీ యొక్క భవిష్యత్తు ప్రణాళికలు ఖర్చును ఆదా చేయడానికి, కోర్-బిజినెస్‌పై దృష్టి పెట్టడానికి దాని దృఢత్వాన్ని ప్రదర్శిస్తాయి.బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం , -మాతృ సంస్థ %ూఅవ%97 కమ్యూనికేషన్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15-20 మందిని తొలగిస్తుంది. తొలగింపులు మొత్తం శ్రామిక శక్తి నుండి 5,000 నుండి 6,300 మంది ఉద్యోగులను తగ్గించగలవని నివేదిక పేర్కొంది. 23 సమయంలో కంపెనీకి దాదాపు 32,798 మంది సగటు ఉద్యోగులు పేరోల్‌లో ఉన్నారని పేర్కొంది. వీరిలో 29,503 మంది చురుకుగా నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల సగటు జీతాలు రూ.7,87,000గా నమోదైందని నివేదిక మరింత హైలైట్ చేసింది.ఎయిర్ ఇండియా కొత్త సీఎఫ్ఓగా సంజయ్ శర్మ, అధికారికంగా ప్రకటించిన టాటా సన్స్, వచ్చే నెలలో రిటైర్మెంట్ అవుతున్న వినోద్ హేజ్మాదీ24లో ఉద్యోగుల వ్యయం రూ. 10,60,000కు పెరిగిందని, వ్యయం ఏడాది ప్రాతిపదికన 34% పెరిగి రూ.3,124 కోట్లకు చేరుకుందని నివేదిక పేర్కొంది. పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపులను అమలు చేయడం ద్వారా ఏటా రూ.400-500 కోట్లను ఆదా చేసేందుకు కంపెనీ ప్రణాళికను ప్రకటించారు. టెక్నాలజీ, మర్చంట్ సేల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగుల ఖర్చులు పెరిగాయని తెలిపింది. ఈ నేపథ్యంలో %ుఖ్‌వ్ఎ% భవిష్యత్తులో ఉద్యోగుల తొలగింపులను ప్రకటించి, నిర్ణయం వల్ల ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను తెలియజేస్తుందని భావిస్తున్నారు.

# 23 వేల స్థాయికి నిఫ్టీ




ముంబై, మే 24: రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లకు బ్రేక్ పడింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ, హెల్త్‌కేర్ రంగ సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలు చివర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవడం సెంటిమెంట్‌ను నీరుగార్చింది. చమురు ధరలు నిలకడగా ఉండటంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు కుమ్మరించడంతో భారీ నష్టాలను నియంత్రించగలిగాయి.ఇంట్రాడేలో 200 పాయింట్లకు పైగా ర్యాలీ జరిపిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 7.65 పాయింట్లు కోల్పోయి 75,410.39 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తొలిసారిగా 23 వేల పాయింట్లను అధిగమించింది. ఒక దశలో 58.75 పాయింట్లు అందుకొని 23,026.40 రికార్డు స్థాయికి చేరుకున్న సూచీ చివరకు స్వల్పంగా 10.55 పాయింట్లు నష్టపోయి 22,957.10 వద్ద ముగిసింది.ఈవారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు లేదా 1.89 శాతం, ఎన్ఎస్ఈ నిఫ్టీ 455.10 పాయింట్లు లేదా 2 శాతం బలపడ్డాయి.దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల విలువ రూ.4,19,99,274.85 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు), ఎన్ఎస్ఈలో లిట్కస్టైన సంస్థల విలువ రూ.416 లక్షల కోట్లు(5.01 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది.టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి.మరోవైపు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లకు మద్దతు లభించింది.అదానీ పోర్ట్స్ ఇన్‌విప్రో అవుట్‌గౌతమ్ అదానీ గ్రూపునకు చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకానమిక్ జోన్(ఏపీసెజ్)..బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్‌లోకి అడుగుపెట్టబోతున్నది. వచ్చే నెల 24 నుంచి దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన విప్రో స్థానాన్ని ఏపీసెజ్ భర్తీచేయనున్నది. అలాగే టాటా గ్రూపునకు చెందిన ట్రెంట్ లిమిటెడ్ సెన్సెక్స్ 50లోకి ప్రవేశించింది. ఈ ఇండెక్స్ నుంచి దివీస్ ల్యాబ్ వైదొలిగింది.

## సింగపూర్‌లో మళ్లీ కొవిడ్ వేవ్.. వారంలోనే 26వేల మందికి వైరస్!




సింగపూర్‌లో కొవిడ్-19 కొత్త వేవ్ కోరలు చాచింది. వారం రోజుల్లోనే 26 వేల మంది వైరస్ బారిన పడ్డారు. ఈ నెల 5 నుంచి 11వ తేదీ మధ్య 25,900 కొత్త కేసులు నమోదైనట్లు వైద్యారోగ్యమంత్రి కుంగ్ తెలిపారు. ప్రజలు మళ్లీ మాస్కులు ధరించాలని, కేపీ.2 వేరియంట్ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు పడకల సామర్థ్యాన్ని మెరు

## సాఫ్ట్‌వేర్‌లో ఏఐ నిపుణులకు ఫుల్ డిమాండ్..



రోజురోజుకు టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వేగంగా పెరుగుతున్నది. దీంతో సాఫ్ట్ వేర్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు కూడా ఈ టెక్నాలజీని నేర్చుకోవాల్సిన పరిస్థితి వస్తోంది.గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా వంటి గ్లోబల్ టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీలు సైతం కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యం గల ఇంజినీర్లను తీసుకోవడానికే ఆసక్తి చూపుతున్నాయి. ఈ టెక్నాలజీలో ప్రావీణ్యం గల వారికి అధిక వేతనాలు చెల్లిస్తున్నాయి. సాధారణ ఇంజినీర్ల కంటే ఏఐ నిపుణులకు 50 శాతం అధిక వేతనం చెల్లిస్తున్నాయని ఐటీ ఉద్యోగుల వేతనాలను ఎప్పటికప్పుడు విశ్లేషించే ప్లాట్ ఫామ్ 'లెవెల్స్.ఎఫ్‌వైఐ' తాజాగా విడుదల చేసిన నివేదికలో తేలింది.గత నెలాఖరు నాటికి అమెరికాలో ఏఐ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల వేతనం సరాసరి మూడు లక్షల డాలర్లు. అంటే మన కరెన్సీలో రూ.2,49,31,650 అన్న మాట. సాధారణ ఇంజినీర్లతో పోలిస్తే ఏఐ ఇంజినీర్లు లక్ష డాలర్ల అధిక వేతనం అందుకుంటున్నారని ఈ నివేదిక వెల్లడించింది. రెండేండ్ల క్రితం అంటే 2022లో ఏఐ నిపుణులు, సాధారణ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల మధ్య వేతనంలో వ్యత్యాసం 30 శాతం ఉంటే, ఇప్పుడది 50 శాతానికి చేరుకున్నది.గుపరుచుకోవాలన్నారు.వచ్చే రెండు నుంచి నాలుగు వారాల్లో కొవిడ్ కేసులు గరిష్ఠస్థాయిలో పెరుగుతాయని, జూన్ మధ్య వరకు కేసులు అత్యధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏప్రిల్ చివరివారంలో 13,700 కేసులు నమోదైనట్టు వివరించారు.

## ఉక్రెయిన్ సరిహద్దులపై విరుచుకుపడుతున్న రష్యా



ఉక్రెయిన్ ఈశాన్యంలో ఉన్న ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. శుక్రవారం జరిగిన దాడుల్లో రైలు పట్టాలు, రైల్వే ఆస్తులు దెబ్బతిన్నాయి.దీంతో ఆ ప్రాంతంలోని చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రష్యా దాడుల్లో భవనాలు కూడా దెబ్బతిన్నట్లు చెప్పారు. ఈ నెల 10 నుంచి ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా విరుచుకుపడుతోంది. నాటి నుంచి 11 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వచ్చే 60 రోజుల్లో అనాథలు, ఒంటరి పిల్లలను తప్పనిసరిగా అక్కడి నుంచి తరలించాలని ప్రాంతీయ గవర్నర్ ఒలెహ్ సినేహుబో వివరించారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దళాలు దాడులు చేస్తున్నాయి. ఇవన్నీ ఒక వ్యూహం ప్రకారం సమన్వయంతో సాగుతున్నట్లు విశ్లేషిస్తున్నారు. రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంతో కుదేలైన ఉక్రెయిన్‌కు ఇది శరాఘాతంగా మారింది.ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ఉక్రెయిన్ సైన్యానికి తాజాగా రైల్వే నెట్‌వర్క్ ధ్వంసంతో మరిన్ని కష్టాలు వచ్చిపడ్డాయి. రష్యా దాడులను ఎదుర్కోవడానికి అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు పశ్చిమ దేశాల నుంచి అందకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రష్యా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకోగల దీర్ఘశ్రేణి అస్త్రాలను ఇవ్వడానికి ఆ దేశాలు ఇష్టపడటంలేదు. దీంతో ఉక్రెయిన్ సరిహద్దులపై పుతిన్ సేన విరుచుకుపడుతోంది. ఈ ఆయుధాల లోటే ఖర్కీవ్‌పై దాడులకు కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గురువారం రష్యా క్షిపణి ఒకటి ఒక ప్రింటింగ్ కంపెనీపై పడిందని, ఫలితంగా 50వేల పుస్తకాలు దగ్ధమయ్యాయని ఆయన చెప్పారు.

# జీసీసీ బాస్‌లకు గిరాకీ

**రూ.6 కోట్ల జీతమైనా ఇస్తాం**

**ముందుకొస్తున్న బహుళజాతి సంస్థలు**

**దేశంలో ఏఐ, ఎంఎల్, ఇతరత్రా టెక్నాలజీల్లో ప్రావీణ్యానికి పెద్దపీట**



విదేశాల్లోని భారతీయ అనుభవజ్ఞులనూ రప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) అధిపతులకు గిరాకీ భలేగా నడుస్తున్నది. ప్రధాన బహుళజాతి సంస్థలు.. తమ జీసీసీ సెంటర్లలో బాస్‌లుగా పనిచేసేవారికి భారీ ఎత్తున జీతాలిచ్చేందుకు సై అంటున్నాయి మరి. ఏటా ఏకంగా రూ.3 కోట్ల నుంచి 6 కోట్లదాకైనా ఇచ్చేందుకు వెనుకాడటం లేదిప్పుడు. పరిశ్రమ వర్గాల వివరాల ప్రకారం జీసీసీల్లో అత్యున్నత స్థాయిల్లో పనిచేసేందుకు అనుభవమున్నవారు కరువయ్యారు. ఇక భారత్‌లో జీసీసీ కార్యకలాపాలకున్న డిమాండ్ ఏ స్థాయిలో ఉన్నదో తెలిసిందే. దీంతో టాప్ ప్లేస్‌కు ఎంతైనా వెచ్చించేందుకు యాజమాన్యాలు సిద్ధపడుతున్నాయి.గత రెండేండ్లుగా..గత రెండేండ్ల నుంచి దేశంలో చాలావరకు జీసీసీలు వ్యూహాత్మకంగా విస్తరణ బాట పడుతున్నాయి. అయితే సరైన నాయకత్వ లోపం వీటికి ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. ప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఈ పరిణామం.. మొదటికే మోసం తెస్తుందేమోనన్న భయంతో టాలెంట్‌ను ఒడిసి పట్టుకునేందుకు జీతాలను క్రమేణా పెంచుతూపోతున్నాయి. చివరకు కొన్ని జీసీసీల్లో ఎండీలకు ఏటా రూ.8 కోట్లపైనే ఇస్తుండటం గమనార్హం. ఈ మేరకు ఉద్యోగుల అన్వేషణ సంస్థ ఫెనో చెప్తున్నది. కొన్ని సంస్థలైతే ఈ రంగంలో సీనియర్లకు పూర్తి స్వేచ్ఛనూ ఇస్తున్నాయన్నది. వారికి సకల సౌకర్యాలు కల్పిస్తూ నాయకత్వ లోపాలను అధిగమిస్తున్నాయని అంటున్నది. నాలుగేండ్ల క్రితం ప్రముఖ జీసీసీల్లో ఏటా రూ.4 కోట్ల వేతనం తీసుకున్న ఉద్యోగులు.. ఇప్పుడు రూ.8 కోట్ల వేతనం తీసుకుంటున్నారని, బ్యాంకింగ్, ఆర్థిక రంగాలతో ముడిపడి ఉన్న జీసీసీల్లో ఉద్యోగులు 20వేలకుపైగానే ఉన్నారని, వీటి యాజమాన్యాలు తమ జీసీసీ బాస్‌లకు రూ.8 కోట్లకుపైగా వార్షిక వేతనం ఇస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలూ పేర్కొంటున్నాయి.దేశంలోని భారీ జీసీసీల్లో 16-18 శాతం యాజమాన్యాలు తమ జీసీసీ అధిపతులకు ఏటా రూ.3 నుంచి 6 కోట్ల జీతాన్నైనా ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. రెండేండ్ల కిందటిదాకా ఇందులో 10 శాతం కన్నా తక్కువే వేతనాలుగా వచ్చేవి.గత 3-4 ఏండ్లలో కొన్ని ప్రధాన జీసీసీల్లో వేతన ప్యాకేజీలైతే రెట్టింపై రూ.8.5 కోట్లకు పెరిగాయి.కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఇతరత్రా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యం ఉన్నవారిని వరిస్తున్న అధిక వేతనాలు.ప్రతిభావంతులు, నైపు ణ్యం కలిగిన అనుభవజ్ఞుల కొరత దృష్ట్యా విదేశాల్లో ఉన్న భారతీయులకూ దేశంలో పెరుగుతున్న ఆఫర్లుదేశంలోని జీసీసీల్లో 16 లక్షల మంది ఉద్యోగులుంటే.. దాదాపు 75 కంపెనీల్లోనే 11 లక్షల మంది పనిచేస్తున్నారు.వచ్చే రెండేండ్లకుపైగా కాలంలో దేశంలోని దాదాపు 1,800 జీసీసీలు సుమారు 5వేల ఉన్నతస్థాయి ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అగ్రశ్రేణి సంస్థలు ఏఐలో నైపుణ్యం ఉన్నవారికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి.ప్రతిభ కలిగిన ఉద్యోగుల వేతనాల పెంపుపైనే దృష్టి సారిస్తున్న ప్రధాన జీసీసీలు.అమెరికా, ఐరోపా దేశాల్లో పనిచేస్తున్న భారతీయ నిపుణులను అధిక వేతనం ఇచ్చిమరీ స్వదేశానికి తీసుకొస్తున్న జీసీసీ యాజమాన్యాలు.ఏఐ, ఎంఎల్ విభాగాల్లో మారుతున్న టెక్నాలజీ నైపుణ్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులు, అనుభవజ్ఞుల అవసరం ఉంటున్నది. వారిని ఎలాగైనా అందిపుచ్చుకోవడమే ఇప్పుడు దేశీయ జీసీసీల అత్యంత ప్రాధాన్యతాంశం. అందుకే పెద్ద మొత్తాల్లో జీతాలనిచ్చేందుకూ వెనుకాడటం లేదు. చివరకు విదేశాల్లో ఉన్న భారతీయ నిపుణులనూ ఇక్కడకు రప్పిస్తున్నాయి.మీనాక్షి థాకర్, ట్రాన్సెర్చ్ ఇండియా భాగస్వామిభారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లలో సీనియర్ ఉద్యోగుల జీతాలు పెరుగుతున్నాయి. జీసీసీల విస్తరణ దృష్ట్యా నైపుణ్యం కలిగినవారికి డిమాండ్ ఏర్పడింది. కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ వంటి అంశాల్లో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల అన్వేషణ ఇప్పుడు పెద్ద ఎత్తున జరుగుతున్నది.

## జీవిత కాలం పెన్షన్ కోసం ఎల్ఐసీ 'సరళ్ పెన్షన్'.. ఇవీ డిటైల్స్..!

ఇప్పుడు రోజురోజుకు పెరిగిపోతున్న ఖర్చులు.. కుటుంబ అవసరాలు ప్రతి ఒక్కరినీ ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రత్యేకించి రిటైర్మెంట్ దగ్గర్లో ఉన్న వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటుంది. ఒకేసారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వచ్చినా.. తర్వాత ప్రతి నెలా కుటుంబ ఖర్చులు ఎలా అన్న విషయమై మదన పడుతున్నారు. ఇటువంటి వారిని ఇన్వెస్ట్‌మెంట్ వైపు ప్రోత్సహించి నెలవారీగా ఆదాయం అందించే పలు పథకాలు పాపులర్ అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ బీమా సంస్థ.. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ).. కొత్త పెన్షన్ స్కీం 'సరళ్ పెన్షన్' తీసుకొచ్చింది. పాలసీదారుడు ఒకేసారి ఎక్కువ మొత్తం ప్రీమియం చెల్లింపుతో పెన్షన్ పొందొచ్చు. ఈ పాలసీలో రెండు ఆప్షన్లు ఉన్నాయి.ఎల్ఐసీ సరళ్ పెన్షన్ కింద పాలసీదారుడు జీవితాంతం పెన్షన్ పొందడం ఒక ఆప్షన్ అయితే, పాలసీదారు మరణించిన తర్వాత 100 శాతం రిటర్న్‌తో ఉమ్మడి జీవిత వార్షికాదాయం పొందే ఆప్షన్. తొలి ఆప్షన్ ప్రకారం పాలసీదారు జీవించి ఉన్నంత వరకూ యాన్యుటీ చెల్లింపులు వాయిదాల వారీగా చెల్లిస్తారు. వ్యక్తి మరణిస్తే యాన్యుటీ చెల్లింపులు నిలిచిపోయి.. నామినీకి 100 శాతం మొత్తం చెల్లిస్తుంది ఎల్ఐసీ. రెండో ఆప్షన్ ప్రకారం పాలసీదారు, ఆ వ్యక్తి జీవిత భాగస్వామి జీవించి ఉన్నంత కాలం యాన్యుటీ బ్యాలెన్స్ చెల్లిస్తారు. జాయింట్ లైఫ్ యాన్యుటీ మాత్రం జీవిత భాగస్వామితో మాత్రమే తీసుకోవాలి.ఇక ఎల్ఐసీ సరళ్ పెన్షన్ పాలసీ కొనుగోలుకు40 ఏండ్లు కనీస వయస్సు, 80 ఏండ్లు గరిష్ట వయస్సుగా నిర్ణయించింది. ఈ బీమా పథకం కింద చెల్లించే యాన్యుటీని నెలవారీ, త్రైమాసికం, వార్షిక ప్రాతిపదికన చెల్లించేలా ఆప్షన్ ఎంచుకోవచ్చు. పాలసీ ప్రారంభ సమయంలోనే ఎల్ఐసీ తన పాలసీ డాక్యుమెంట్‌తోపాటు యాన్యుటీ రేట్ల హామీ ఇస్తుంది. తదనుగుణంగా పాలసీదారుకు జీవిత కాలం అంతా యాన్యుటీ వాయిదాలు చెల్లిస్తుంది. ఉదాహరణకు 60 ఏండ్ల వయస్సు గల వ్యక్తి రూ.10 లక్షల పెట్టుబడితో వార్షిక యాన్యుటీ ఆప్షన్ ఎంచుకుంటే ఏటా రూ.58,950 యాన్యుటీ వస్తుంది. ఈ స్కీం పూర్తి వివరాలను ఎల్ఐసీ అధికారిక వెబ్ సైట్ ద్వారా గానీ, స్థానిక ఎల్ఐసీ ఆఫీస్ ద్వారా గానీ పొందొచ్చు.

## జనరేటివ్ ఐటీ ఎఫెక్ట్ తో లేఆఫ్స్ ఇన్ఫీ సీఈఓ ఏమన్నారంటే



టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం రోజురోజుకు పెరుగుతున్న వేళ ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు.జనరేటివ్ ఏఐ వల్ల తమ సంస్థలో ఉద్యోగాలు తగ్గించబోమని ఓ ఆంగ్ల టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తేల్చి చెప్పారు. ఆర్థిక మాంద్యానికి తోడు జనరేటివ్ ఏఐ ప్రభావంతో టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీల్లో లేఆఫ్స్ భయంతో ఐటీ రంగ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.తమ వంటి పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలకు జనరేటివ్ ఏఐ వంటి టెక్నాలజీ కలిసి వస్తుందని సలీల్ పరేఖ్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులను తొలగిస్తున్నారా? అన్న ప్రశ్నపై ఆయన స్పందిస్తూ.. తాము అలా చేయడం లేదన్నారు. సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో ఇతర కంపెనీలు ఆ పని చేస్తున్నయని, ఆ విధానం సరి కాదని తాము స్పష్టంగా చెప్పాం అని అన్నారు.

## ఎన్నికల్లో వేసే సిరా గుర్తు ఎందుకు అంత తొందరగా పోదు అసలు బ్లూ ఇంక్ వెనుక ఉన్న హిస్టరీ ఏంటి?



ఎన్నికలు అంటే గుర్తొచ్చేది సిరా గుర్తు! చూపుడు వేలిపై వేసే ఈ సిరా గుర్తు మనం ఓటు వేశామో లేదో చెబుతుంది.. అలాగే దొంగ ఓట్లు పడకుండా అడ్డుకుంటుంది. చేతి వేలిపై వేసిన బ్లూ ఇంక్ తొందరగా చెరిగిపోదు కాబట్టి ఎన్నికల అధికారులు దశాబ్దాలుగా దీన్ని ఓటింగ్‌లో వినియోగిస్తున్నారు. మరి ఇంత ప్రత్యేకమైన ఇంక్ ఎవరికైనా అందుబాటులో ఉంటుందా? దీని మరక అంత తొందరగా పోదు? దీన్ని ఎవరు తయారు చేస్తారు? అసలు ఈ చెరిగిపోని సిరా వెనుక ఉన్న కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఈ బ్లూ ఇంక్‌ను ఎప్పుడు తీసుకొచ్చారు?

దేశంలో తొలిసారి ఎన్నికలు నిర్వహించిన సమయంలో ఎన్నికల సంఘం చాలా సమస్యలు ఎదుర్కొంది. వాటిలో ముఖ్యమైనది దొంగ ఓట్లు. ఒకసారి ఓటు వేసిన వాళ్లు మళ్లీ మళ్లీ వస్తుండటంతో వావటిని ఎలా అడ్డుకోవాలో తెలియక ఎన్నికల అధికారులు తలలు పట్టుకున్నారు. ఆ తర్వాత సుదీర్ఘ మేదో మథనం తర్వాత చేతి వేలిపై చెరిగిపోని సిరా గుర్తు వేయాలనే ఆలోచన వచ్చింది. అదే బ్లూ ఇంక్ పద్ధతి. దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకు తీసుకొచ్చిన ఈ బ్లూ ఇంక్ పద్ధతిని దశాబ్దాలుగా ఎలక్షన్ కమిషన్ అమలు చేస్తున్నది.1962 ఎన్నికల్లో తొలిసారిగా ఈ చెరగని సిరాను ఉపయోగించారు. సుకుమార్ సేన్ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారిగా ఉన్నప్పుడు దీన్ని తీసుకొచ్చారు. అప్పట్నుంచి ప్రతి ఎన్నికల్లోనూ ఈ సిరాను వాడుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో రూ.33 కోట్ల ఖర్చుతో 26 లక్షల వయల్స్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఉపయోగించింది. అయితే ఈసారి 26.55 లక్షల వయల్స్‌ను ఆర్డర్ చేసింది. దీనికోసం రూ.55 కోట్ల వరకు ఖర్చు చేసింది. ఎన్నికల సంఘం ఆర్డర్ చేసిన వయల్స్ ఒక్కో దాంట్లో 10 మిల్లీ లీటర్ల సిరా ఉంటుంది. ఒక్క సీసాతో దాదాపు 700 మంది ఓటర్ల వేళ్లపై సిరా గుర్తు వేయవచ్చు.

### ఎవరు తయారు చేస్తారు?

ఓటు వేసిన వారి చూపుడు వేలిపై రాసే ఈ స్పెషల్ ఇంక్‌ను భారత ఎన్నికల సంఘం మాత్రమే తయారు చేయిస్తుంది. మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ అనే సంస్థ ఒక్కటే ఈ ఇండెలబుల్ ఇంక్‌ను తయారు చేస్తుంది. దీని తయారీ ఫార్ములా చాలా రహస్యంగా ఉంచుతారు. ఎంపీవీఎల్ డైరెక్టర్లకు కూడా ఈ ఫార్ములా తెలియదు. కేవలం సంస్థలో పనిచేసే ఇద్దరు కెమిస్ట్‌లకు మాత్రమే ఈ ఇంక్ తయారీ విధానం తెలుసు. రిటైర్మెంట్ లేదా అనుకోని కారణాలు ఏర్పడినప్పుడు మాత్రమే.. నమ్మకస్తులైన తర్వాతి ఉద్యోగులకు ఈ ఫార్ములాను బదిలీ చేస్తారు.

### సిరా గుర్తు తొందరగా ఎందుకు చెరిగిపోదు!

ఈ సిరా తయారీకి సిల్వర్ నైట్రేట్ రసాయనాన్ని ఉపయోగిస్తారు. సిల్వర్ నైట్రేట్ ఈ సిరాను ప్రకృతిలో ఫొటోసెన్సిటివ్‌గా చేస్తుంది. దీని కారణంగా సూర్యరశ్మి తాకినప్పుడు ఈ సిరా ముదురు రంగులోకి మాత్రమే మారుతుంది. ఈ సిరా వేలిపై పూసినప్పుడు గోధుమ రంగులో ఉంటుంది. ఆ తర్వాత కొంత సమయానికి ముదురు ఊదా రంగులోకి.. ఆపై నల్లగా మారుతుంది. కాగా, ఈ సిరాలో వాడే సిల్వర్ నైట్రేట్.. మన శరీరంలోని ఉప్పుతో కలిసినప్పుడు అది సిల్వర్ క్లోరైడ్‌గా తయారవుతుంది. ఇది చర్మానికి అతుక్కుని ఉంటుంది. నీరు లేదా ఇతర రసాయనాల ద్వారా తొలగించలేకుండా తయారవుతుంది. చర్మ కణాలు పాతబడి.. మృతకణాలు ఒక్కొక్కటిగా రాలిపోయినప్పుడు మాత్రమే ఈ సిరా గుర్తు క్రమంగా అదృశ్యమవుతుంది.

### 25 దేశాలకు మన దగ్గరి నుంచే !

ఎన్నికల్లో ఉపయోగించే ఈ సిరాను కేవలం భారత్‌లో మాత్రమే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలు కూడా వాడుతున్నాయి. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేసియా, నేపాల్, దక్షిణాఫ్రికా సహా 25కి పైగా దేశాలు మన సిరాను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని ఎంపీవీఎల్ కంపెనీ ఎండీ ఇర్ఫాన్ వెల్లడించారు.

## ఈపీఎఫ్ సొమ్మును ఎలా పొందాలి.. ఉద్యోగం వీడినవారు ఏం చేయాలి



ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) అనేది ఓ ప్రభుత్వ పథకం. రిటైర్మెంట్ తర్వాత వేతన జీవులకు సామాజిక భద్రత కల్పించడం కోసం ఉద్దేశించినది. ఉద్యోగాలు మారుతున్నప్పుడు.. ప్రస్తుత సంస్థ నుంచి కొత్త సంస్థకు మన ఈపీఎఫ్‌ను బదిలీ కూడా చేసుకోవచ్చు. అయితే ఉద్యోగం వీడిన తర్వాత మీ ఈపీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకోవాలనుకుంటే తప్పక రెండు నెలలు వేచి ఉండాల్సిందే. కాగా, నిబంధనల ప్రకారం ఈ సమయంలో నెల రోజులపాటు నిరుద్యోగులుగా ఉంటే వారి ఈపీఎఫ్ సొమ్ములో 75 శాతం, రెండు నెలలు ఉద్యోగం దొరక్కపోతే మిగతా ఆ 25 శాతం సొమ్మునూ ఉపసంహరించుకోవచ్చు. ఇక ఈపీఎఫ్ విత్‌డ్రాయల్స్.. మీ ఉద్యోగ కాలం, ఇతరత్రా ఆదాయ వనరుల ఆధారంగా వర్తించే పన్నులకు లోబడి ఉంటాయి.ఐదేండ్లు కాకముందే మీ పీఎఫ్ ఖాతా నుంచి సొమ్మును తీసుకోవాలనుకుంటే పన్నులు వర్తిస్తాయి. అలా కాకుండా ఫామ్ 31 ద్వారా మీ పాత సంస్థ నుంచి కొత్త సంస్థలోకి ఈపీఎఫ్ ఖాతాను బదిలీ చేసుకుంటే కొంత కాలం తర్వాత సీనియారిటీ పెరిగి పన్నుల నుంచి తప్పించుకోవచ్చు. మీ ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలతో మీ యూనివర్సల్ అకౌంట్ నెంబర్ (యూఏఎన్)ను జత చేసుకుంటే ఆన్‌లైన్ విత్‌డ్రాయల్స్ సులభతరంగా ఉంటాయి.ఆన్‌లైన్‌లో మీ ఈపీఎఫ్ ఉపసంహరణ ఇలా..తొలుత యూఏఎన్, పాస్‌వర్డ్‌ను ఉపయోగించి మీ యూఏఎన్ మెంబర్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి.'ఆన్‌లైన్ సర్వీసెస్' ట్యాబ్‌పై క్లిక్ చేసి, మీకు అవసరమైన ఈపీఎఫ్ అడ్వాన్స్ విత్‌డ్రాయల్ ఫామ్‌ను పొందడానికి డ్రాప్-డౌన్ మెనూ నుంచి 'క్లెయిమ్ (ఫామ్-31, 19, 10సీ, 10డీ)' ఎంచుకోండిస్క్రీన్‌పై మీ సభ్యత్వ వివరాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మీ బ్యాంక్ ఖాతా నెంబర్‌లోని చివరి 4 నెంబర్లను ఎంటర్ చేసి, 'వెరిఫై'పై క్లిక్ చేయండి. ఆపై మరింత ముందుకెళ్లేందుకు 'యెస్'పై క్లిక్ చేయండి.'ఆన్‌లైన్ క్లెయిమ్ కోసం ప్రొసీడ్' ఆప్షన్‌పై క్లిక్ చేయండి.కొద్దిమేరకే నిధుల్ని తీసుకోవాలనుకుంటే 'పీఎఫ్ అడ్వాన్స్ (ఫామ్ 31)'ను ఎంచుకోండి.ఓ కొత్త ఫామ్ తెరుచుకుంటుంది. అందులో మీ అవసరాన్ని తెలియజేయాలి.సర్టిఫికేషన్‌పై టిక్ చేసి, మీ దరఖాస్తును సమర్పించాలి.ఈ సందర్భంగా మీరు నింపిన ఈపీఎఫ్ క్లెయిమ్ ఫామ్‌లో వివరాలకు అనుగుణమైన ధ్రువపత్రాలను జత చేయాల్సి రావచ్చు.ఒక్కసారి మీ విత్‌డ్రాయల్ విజ్ఞప్తి ఆమోదం పొందితే, మీ ఈపీఎఫ్ ఖాతా నుంచి నగదు మీరు సూచించిన బ్యాంక్ ఖాతాలో 15-30 రోజుల్లో జమవుతుంది.ఈ మేరకు మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది.

# దండకారణ్యంలో కార్పొరేట్ యుద్ధం


'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టింది. అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసింది. వేలాది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలతో అడవి అణువణువునూ శోధిస్తున్నది. ఆదివాసీ గూడేలను తగలబెడుతున్నది. నిర్దాక్షిణ్యంగా ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురుటేర్లను పారిస్తున్నది. మావోయిస్టులను.. అమాయక ఆదివాసీ తెగలను ఊచకోత కోస్తున్నది. మారణహోమాన్ని సృష్టిస్తున్నది. మానవహక్కుల హననానికి పాల్పడుతున్నది. హింసతో, అణచివేతతో అడవిలో కల్లోలం రేపుతున్న ˊతేడాది జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌లో అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 500 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారంటే ఎంతటి భీతావహ పరిస్థితి నెలకొన్నదో అర్థం చేసుకోవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘన ఏ తీరుగా సాగుతున్నదో ఒక అంచనాకు రావచ్చు. మరోవైపు దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ పౌరసమాజం నుంచి అంతే స్థాయిలో డిమాండ్ పెల్లుబుకుతున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభలో లక్షలాది జనం సాక్షిగా వేదికపై నుంచి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోనూ ఒక కదలిక ప్రారంభమైంది. కానీ, కేంద్రం మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు, అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలిసిపోతున్నది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతున్నది. మరింతకీ ఈ మావోయిస్టులు ఎవరు? ఎక్కడినుంచి వచ్చారు? అడవుల్లో ఎందుకు మగ్గుతున్నారు? ఆయుధాలు ఎందుకు చేపట్టారు? ఆదివాసులతో వారికి అనుబంధమెక్కడది? వారికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకున్న వైరమేమిటి? స్వజాతి జనులపై ఎందుకోసం.. ఎవరికోసం ఈ హింస? ఎవరి వికాసానికీ రక్తపాతం? ఆపరేషన్ కగార్ ఆంతర్యమేంటి? ఎవరికి లాభం? మరెవరికి నష్టం? అనే మౌలిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటికి జవాబులు కూడా సుస్పష్టం. మావోయిస్టులు దిగంతాల నుంచి ఊడిపడలేదు. శత్రుదేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులు కాదు. ఈ భారతావని బిడ్డలే. మన సోదరీ సోదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు, మనకు మధ్య ఉన్నది కేవలం సిద్ధాంత వైరుధ్యమే. అది శాంతిభ్రదతల సమస్య కాదు. ఒక రాజకీయ ఉద్యమం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణం. సూటిగా చెప్పాలంటే భారత రాజ్యాంగంలోని ఆదేశిక స్రూతాల అమలు కోసం ఒక వర్గం తరాలుగా సాగిస్తున్న సాయుధ పోరాటం. బిర్సా ముండా, కుమ్రంభీమ్‌ల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. మరెందుకు మావోయిస్టులపై ఈ ప్రభుత్వాల యుద్ధం అంటారా? దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం. దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైనా అదింకా దండకారణ్యమంతటికీ విస్తరించలేదు. అందుకు ప్రధాన కారణం దండకారణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ అడవిబిడ్డలకు ఆలంబనగా నిలుస్తున్న మావోయిస్టులు. అందుకే ఖనిజ సంపద దోపిడీకి ఏ అడ్డు లేకుండా చేసుకునేందుకు కార్పొరేట్‌శక్తులు, వాటి అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆ ఆదివాసీలు, మావోయిస్టుల ఏరివేతకు కుట్రపూరిత ప్రణాళికలకు సైతం దశాబ్దాల కిందటే తెరలేపాయి. ప్రపంచంలోనే అపారమైన, అత్యంత అరుదైన ఖనిజ నిల్వలకు చిరునామా మన భారతదేశం. అందులోనూ ప్రధానంగా దండకారణ్య ప్రాంతం. మన దేశంలో అటవీ విస్తీర్ణం 2.29 మిలియన్ చ.కి.మీ. ఆ మొత్తం విస్తీర్ణంలో మధ్య భారతంలోని దండకారణ్యం 9.60 శాతం. ఇక ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, పశ్చిమబెంగాల్ తదితర అతిపెద్ద రాష్ట్రాల్లో లక్షలాది చదరపు కిలోమీటర్ల పరిధిలో దండకారణ్యం విస్తరించి ఉన్నది. తెలంగాణ ప్రాంతంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు, ఏపీలో తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఆ పరిధిలోకి వస్తాయి. ఈ అటవీక్షేత్రం లక్షల కోట్ల విలువైన ఖనిజ నిక్షేపాల నిలయం. ఈ దేశ జాతి సంపద. దాని విలువ దశాబ్దకాలం కిందటనే రూ.9 వేల లక్షల కోట్లని ఒక ప్రాథమిక అంచనా. ఇప్పుడది అంతకు రెట్టింపు. ఆ ఖనిజ సంపదపై దశాబ్దాల కిందటనే సామ్రాజ్యవాదుల కన్ను పడింది. 1968లో జపాన్‌కు చెందిన బైలదిల్లా కంపెనీ మైనింగ్ ప్రారంభించి ఇనుప రజను కొల్లగొట్టడం మొదలుపెట్టింది. ఆ తర్వాత టాటా పోస్కో, ఎస్సార్ జిందాల్, రియో టింటో, బీహెచ్‌ఐ, మిట్టల్, వేదాంత రీసోర్సెస్ వంటి విదేశీ కార్పొరేట్ సంస్థలు జతకలిశాయి. ఇప్పుడు ఆ ఖనిజ సంపద దోపిడీకి అదానీ, అంబానీ తదితర దేశీయ కార్పొరేట్ శక్తులు క్యూ కట్టాయి. ఆయా కంపెనీలకు జాతి సంపదను గంపగుత్తగా దోచిపెట్టేందుకు ఢిల్లీ పెద్దలు ఒప్పందాలు చేసుకున్నారు, చేసుకుంటూనే ఉన్నారు. రాబోయే మూడు దశాబ్దాల్లోగా అక్కడి ఖనిజసంపద యావత్‌ను కొల్లగొట్టే లక్ష్యంతో బడా పారిశ్రామికవేత్తలు, వారి కనుసన్నల్లో నడుస్తున్న కేంద్రం ముందుకు సాగుతున్నట్టు స్పష్టంగా తెలిసిపోతున్నది. అదిప్పుడు మరింత విశ్వరూపం దాల్చింది. కాంగ్రెస్ హయాంలో 90వ దశకంలో జన జాగరణ్ పేరిట మొదలైన ఊచకోత ఆ తర్వాత 2005లో సల్వాజుడుంగా రూపాంతరం చెందింది. ఆపై గ్రీన్‌హంట్‌గా, ఆపరేషన్ సమాధాన్ పేరిట ముందుకువచ్చింది. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం ఏకంగా అంతిమయుద్ధం ప్రకటించింది. యుద్ధరీతులు మారాయేమో కానీ దమననీతి మాత్రం మారలేదు. రూపమేదైనా వాటి లక్ష్యం ఒక్కటే. మైనింగ్ విస్తరింత. అందుకే అడవి పొత్తిళ్ల నుంచి ఆదివాసీల తరిమివేత. మావోయిస్టుల ఏరివేత. అదిప్పుడు విశ్వరూపం దాల్చింది. కార్పొరేట్ శక్తుల కోసం సాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలని, శాంతిచర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ఇప్పటికే ప్రకటించారు. ఆ శాంతి కోసం దేశ మేధావివర్గం కూడా గళం విప్పుతున్నది. తాజాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటనతో రాజకీయవర్గాల్లోనూ కదలిక వచ్చింది. అయినప్పటికీ కేంద్రం మాత్రం శాంతిచర్చల ఊసే ఎత్తడం లేదు. ఈ నేపథ్యంలోనే దండకారణ్యంలో శాంతి కోసం ఇప్పుడు పౌర సమాజం కూడా డిమాండ్ చేయాలి. ఎందుకంటే ఆదివాసీల విస్థాపన తర్వాత.. మావోయిస్టులను ఏరివేశాక జరగబోయేది ప్రకృతి వినాశనమే. దండకారణ్యాన్ని ఛిద్రం చేయడమే. పోయేది అడవే కదా? అడవిబిడ్డలే కదా? అని అనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటి ఉండదు. భారతదేశంలో ఎక్కడా లేని జీవ వైవిధ్యానికి ఆలవాలం దండకారణ్యం. అనేక నదుల జన్మస్థానం. విస్తారమైన వర్షపాతానికి మూలధారం. భూగర్భజలాల పెంపులోనూ ఈ పర్వతశ్రేణులే కీలకం. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికేసి, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదంతా క్షామం. అంతేనా మైనింగ్ వ్యర్థాలతో నీరు, గాలి కాలుష్యం. వెరసి అడవంచు గ్రామాల్లో మానవ మనుగడే ఒక ప్రశ్నార్థకం. ఇదేమీ ఊహాజనితం కాదు. అమెజాన్ అడవిని నాశనం చేసుకొని నేడు తీవ్ర కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం ఓ సజీవ సాక్ష్యం. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరిత్ర చెప్తున్న సత్యం. మన దేశ నడిబొడ్డులో ఆ వినాశనం ఇప్పటికే మొదలైంది. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతున్నది. అందుకే ఇప్పుడు శాంతికోసమే కాదు, భవిష్యత్తు తరాల భద్రత కోసమూ గళం విప్పాలి. కదం కదపాలి. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవి బిడ్డల పోరాటానికి బాసటగా నిలవాలి. అది అత్యావశ్యం. మరీ ముఖ్యంగా తెలంగాణ కర్తవ్యం. ఎందుకంటే రాష్ట్ర వరదాయినిగా నిలిచే గోదావరి జలాలకు ప్రాణాధారం. ప్రాణహిత జన్మస్థానం ఆ దండకారణ్యమే.

# మరో పోరాటానికి నాంది



ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణ సమాజం నాటి పాలకుల అలసత్వంతో అణచివేతకు గురైంది. కరువు- కాటకాలతో భూములు బీళ్లు వారడం, అతివృష్టి-అనావృష్టి, ఆకలి, అప్పులు, దారిద్ర్యం వెంటాడింది. మరోవైపు పంటకు కనీస గిట్టుబాటు ధర లేక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. వందల మీటర్ల లోతు వరకు బోర్లు వేసినా, బావులు తవ్వినా నీటి చుక్క దొరకని దుస్థితి. తెలంగాణ ఎడారిని మరిపించింది. ఆంధ్రా వలసవాద పాలనలో మన బతుకులేమిటో, మన గమనం ఏమిటో తెలియని అయోమయ పరిస్థితి. ఈ నేపథ్యంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను చూసి ఆవేదన చెంది ఒక వేగుచుక్కలాగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వచ్చారు. తెలంగాణ భౌగోళిక, చారిత్రక, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అణచివేతలను వివిధ కోణాల్లో అధ్యయనం చేసి ఉద్యమ వ్యూహాలను రూపొందించుకోవడంలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. చివరకు తన పదవులకు రాజీనామా చేసి 2001 ఏప్రిల్ 27న జలదృశ్యం వేదికగా టీఆర్ఎస్‌ను స్థాపించి, ప్రజలను ఉద్యమ పథంలో నడిపారు. చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ ఎంత నిబద్ధతతో పని చేశారో.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికతో అంతే నిబద్ధతతో కృషి చేశారు. ఒకనాడు ఆంధ్రా పాలకులు వ్యవసాయం దండగ అన్న చోటే వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మిషన్ భగీరథ, 24 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్తు, ఐటీ, పారిశ్రామికరంగాల్లో వృద్ధి, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాల కల్పన, కులవృత్తులకు చేయూత, ఆసరా పింఛన్లు అందజేశారు. దశాబ్దం పాటు కొనసాగిన కేసీఆర్ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయి. వినూత్న పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకొచ్చారు. కానీ, గత దశాబ్ద కాలంగా జరిగిన అభివృద్ధి 16 నెలల కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందడం బాధాకరం. శాంతియుతంగా సుదీర్ఘ కాలం పోరాటం చేసి, తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన స్వరాష్ట్రాన్ని సాధించి, దశాబ్దం పాటు అధికారంలో ఉండి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలు జరుపుకొంటున్న వేళ దగాపడిన తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఈ రజతోత్సవ సభ మరో పోరాటానికి నాంది పలుకనున్నది.

# పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు



పల్లెటూరు అంటేనే ప్రకృతి సోయగాలు, అందమైన జీవితం, ఆనందాయక జీవనం, పరస్పర సహకారం, స్నేహబంధాలకు నిలయం. గడిచిన తరాల పల్లె ప్రజలు భేదాభిప్రాయాల కంటే బంధాలు, బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు. కానీ, రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది. కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు, ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది. ప్రతి ఎన్నికతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు. ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం.. మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం. కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి పల్లె రాజకీయాలు. చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు, ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి. పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు, అతని కింద చిన్న నాయకులు.. వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు.. వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ కక్షలు పెరుగుతున్నాయి. ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు, పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.. 'మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపోతున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం.. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం.. గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం.. వృద్ధులకు గౌరవం లభించడం.. ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం. ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి. రాజకీయాలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది. కానీ, అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు. అందుకే పల్లె ప్రజలు విచక్షణతో మెలగాలి. పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు. కానీ, గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్షలతో జీవిస్తుంటారు. ఇలా పగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి.. పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

# డీలిమిటేషన్‌పై గొంతెత్తాలి



సంఖ్యాబలంతో లోక్‌సభ, రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, టీడీపీ వంటి మిత్రపక్షాల సహకారం బీజేపీకి తోడైంది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశమున్నది. ఎన్డీఏ, ఇండియా కూటములతో సంబంధం లేకుండా దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా పోరాడకపోతే.. దక్షిణాది రాష్ట్రాలకు, ఇక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే లోక్‌సభ స్థానాల సంఖ్య భారీగా పెరుగుతుంది. అదే జరిగితే ఉత్తరాది రాష్ట్రాలు భారీగా లబ్ధి పొందుతాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువ లేకుండాపోతుంది. 1951-52లో దేశ జనాభా 36 కోట్లు కాగా, అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో లోక్‌సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏండ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పటి ప్రధాని వాజపేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది. జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా? అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 120కి చేరుకునే అవకాశం ఉంది. రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్ సహా ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగే ఆస్కారం ఉంది. 1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 ఉన్నప్పుడు, అందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాటా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే, ప్రస్తుతం డీలిమిటేషన్‌తో తెలంగాణలో లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 20కి మాత్రమే పెరుగుతాయి. ఏపీలో 25 నుంచి 28కి, తమిళనాడులో 39 నుంచి 41కి సీట్లు పెరిగే ఆస్కారం ఉంది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటే పార్టీ సులభంగా కేంద్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. ఈ తరుణంలో పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గితే దక్షిణాదిని కేంద్రం అస్సలు పట్టించుకోదు. డీలిమిటేషన్ వల్ల మనకు జరిగే అన్యాయంపై దక్షిణాదికి చెందిన మెజారిటీ రాజకీయ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందుంచారు. డీలిమిటేషన్‌ను మరో 25 ఏండ్లు వాయిదా వేయాలన్నది ఇందులో ముఖ్యమైనది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన టీడీపీ, జనసేనతోపాటు వైఎస్ఆర్‌సీపీ సైతం ఈ దక్షిణాది రాజకీయ పార్టీల జేఏసీలో యాక్టివ్‌గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు దక్షిణాదికి అన్యాయం చేసే డీలిమిటేషన్‌పై పోరాడాలి. లేకపోతే ప్రజల ముందు ముద్దాయిలుగా నిలబడాల్సి ఉంటుంది.

# అధ్యక్షుడి ఎంపిక అంతర్మథనం




బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో గతంలో ఆరెస్సెస్‌దే పెత్తనం సాగేది. అయితే, ఇదంతా 2014కు ముందు ముచ్చట. 2014, 2019 ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతు అవసరం లేకుండా బీజేపీని మోదీ సోలోగా ఎప్పుడైతే అధికారంలోకి తీసుకువచ్చారో అప్పట్నుంచి పరిస్థితి మారిపోయింది. కానీ, 2024లో సీన్ మళ్లీ రివర్స్ అయ్యింది. ఈ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో పార్టీ అధ్యక్షుడి ఎంపికలో మోదీ ప్రభావం నామమాత్రంగా మారడంతో.. తమ ఉనికిని చాటుకోవడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. మరోవైపు తమకు నచ్చిన వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటించాలని మోదీ-షా వర్గం పట్టుబడుతున్నది. వెరసి సంఘ్‌పరివార్ నేతలు, బీజేపీ నాయకుల మధ్య నెలకొన్న ఈ వివాదం కారణంగా బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో తీవ్రమైన జాప్యం నెలకొన్నట్టు అర్థమవుతున్నది. బీజేపీ తర్వాతి అధ్యక్షుడు ఎవరన్న దానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఆరెస్సెస్, బీజేపీ నాయకుల మధ్య కుదిరే ఏకాభిప్రాయంపై ఆధారపడే కమలం అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందనేది గత అనుభవాలను బట్టి అర్థమవుతున్నది. అయితే, ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తున్నది. మార్చి 30న నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఆరెస్సెస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ మెమోరియల్‌ను ఆయన సందర్శించారు. అదే సమయంలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌తో మోదీ భేటీ అయ్యారు. దీంతో అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఆరెస్సెస్-బీజేపీ మధ్య నెలకొన్న పొరపొచ్చాలకు ముగింపు పలకడంతో పాటు కొత్త అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే జరుగుతుందని అందరూ భావించారు. అయితే, అలా జరగలేదు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో అధ్యక్షుడి ఎంపికకు మరింత సమయం పట్టేలా కనిపిస్తున్నది. 2020లో బీజేపీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జగత్ ప్రకాశ్ నడ్డా ఇప్పటికీ ఆ పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీలో సాధారణంగా 'వన్ మ్యాన్, వన్ పోస్ట్' అనే నిబంధన ఉంటుంది. అయితే, ఈ సూత్రానికి అతీతంగా నడ్డా అధ్యక్ష పదవితో పాటు ఆరోగ్య మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పలు పదవులను చేపట్టడం గమనార్హం. నిర్ణీత సమయంలో అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను చేపట్టడం ఆ పార్టీలో ఓ ఆనవాయితీగా, నియమంగా ఉండేది. అయితే, ఈసారి అది గాడి తప్పినట్టు తెలుస్తున్నది. గత చరిత్రను చూసుకుంటే, ఆరెస్సెస్ ఎంపిక చేసిన వ్యక్తినే బీజేపీ అధ్యక్షుడిగా నియమించడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే, గడిచిన పదేండ్లలో చూడని విధంగా నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో అధ్యక్షుడి ఎంపికలో తన ఉనికిని చాటుకోవడానికి, బీజేపీ నియంత్రణను తగ్గించడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మరుసటి ఏడాది దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడుతో పాటు పశ్చిమబెంగాల్‌లో, ఆ తర్వాతి ఏడాది సంఘ్ పరివార్‌కు అడ్డాలుగా పిలిచే యూపీ, గుజరాత్ అసెంబ్లీలకూ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పార్టీ క్యాడర్‌పై పట్టున్న విశ్వాసపాత్రుడిని అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. ఈ క్రమంలోనే 2024 ఆగస్టులో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నివాసంలో అత్యున్నత స్థాయి భేటీ జరిగింది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ అగ్రనేత దత్తాత్రేయ హొసబాలే, ఆరెస్సెస్ సంయుక్త కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సంస్థాగత నైపుణ్యాలు కలిగిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని ఆరెస్సెస్ ప్రయత్నిస్తుండగా, మోదీ-షా ద్వయం మెప్పు పొందిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని బీజేపీ పరివారం పట్టుబడుతున్నది. గడిచిన పదేండ్లలో బీజేపీ అధ్యక్షుడు పార్టీకి సంబంధించిన వ్యక్తిగా కంటే మోదీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తిగా ఎక్కువగా పని చేసినట్టు ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, ఇప్పుడు ఎంపిక చేసే వ్యక్తి ప్రభుత్వం నీడలో కాకుండా స్వతంత్రంగా పనిచేయాలని సంఘ్ పరివార్ కోరుకుంటున్నది. అడ్మినిస్ట్రేటివ్, ఆర్గనైజేషనల్ స్కిల్స్ కలిగిన సంఘ్ నేత శివరాజ్‌సింగ్ చౌహాన్ లేదా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లేదా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి సంజయ్ జోషిని బీజేపీ తర్వాతి అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, దీనికి భిన్నంగా.. కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టార్ లేదా భూపేంద్ర యాదవ్ లేదా ధర్మేంద్ర ప్రధాన్‌ను అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టాలని బీజేపీ నాయకత్వం తలపోస్తున్నది. ఒకవేళ, దక్షిణాదికి అవకాశం ఇవ్వాలనుకుంటే.. తెలంగాణ నుంచి ఎవరో ఒకరికి లేదా మహిళకు అవకాశం కల్పించాలనుకుంటే ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి పట్టం కట్టాలని బీజేపీ భావిస్తున్నది. కాగా యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాలకు బీజేపీ అధ్యక్షులను నియమించాల్సి ఉన్నది. ఈ క్రమంలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపికపై ఆరెస్సెస్, బీజేపీ మధ్య చర్చలు త్వరలోనే కొలిక్కివచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

## బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్ ఈ రెండు ప్లాన్స్ వ్యాలిడిటీ పెంపు




భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు.. బిఎస్ఎన్ఎల్ తన రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచాలని నిర్ణయించింది. మదర్స్ డే సందర్భంగా ప్రభుత్వ టెలికాం కంపెనీ రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును 29 రోజులు పెంచింది. దీనితో పాటు, వినియోగదారులకు రూ.120 వరకు చౌకగా మూడు రీఛార్జ్ ప్లాన్లను అందిస్తున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. మే 7వ తేదీ అంటే ఈరోజు నుండి మే 14వ తేదీ వరకు వెబ్‌సైట్ లేదా సెల్ఫ్ కేర్ యాప్ నుండి రీఛార్జ్ చేసుకుంటే, ఈ రెండు ప్రీపెయిడ్ ప్లాన్‌లలో మునుపటి కంటే ఎక్కువ వాలిడిటీని వినియోగదారులు పొందుతారు. మే 11వ తేదీ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఈ ఆఫర్ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించింది.

**రూ.1499 ప్లాన్:**

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఈ రీఛార్జ్ ప్లాన్ రూ.1,499కు వస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు 336 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. అయితే, మదర్స్ డే ఆఫర్ కింద వినియోగదారులు ఈ ప్లాన్‌లో 365 రోజులు అంటే పూర్తి సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌ల గురించి మాట్లాడుకుంటే, వినియోగదారులు అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని పొందుతారు.

## భారత్ పాక్ ఉద్రిక్తతల నడుమ పసిడి రూటు ఎటువైపు గోల్డ్ రేటు పెరుగుతుందా తగ్గుతుందా



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, బంగారం ధరలపై ఈ భౌగోళిక-రాజకీయ సంక్షోభం ఎలాంటి ప్రభావం చూపుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఇటీవలి రిపోర్టుల ప్రకారం, భారత సైన్యం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలపై క్షిపణి దాడులు జరిపింది, దీనికి ప్రతీకారంగా పాకిస్తాన్ సైన్యం కూడా స్పందించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ పరిస్థితుల్లో బంగారం ధరలు పెరుగుతాయా, తగ్గుతాయా అనే విషయాలు తెలుసుకుందాం.. భారత్-పాకిస్తాన్ ఘర్షణలు బంగారం ధరలను పెంచే అవకాశం ఉందని అనేక రిపోర్టులు సూచిస్తున్నాయి. భారత్‌లో బంగారం ధరలు మే 7, 2025న 10 గ్రాములకు రూ. 1,00,750 (99.9% స్వచ్ఛత)కి చేరాయి, ఇది మునుపటి రోజు రూ. 99,750 నుండి రూ. 1,000 పెరుగుదలను సూచిస్తుంది. ఈ పెరుగుదలకు భౌగోళిక ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇండియా-పాక్ సైనిక చర్యలు, ప్రధాన కారణంగా చెప్పబడుతున్నాయి. భారత్, పాకిస్తాన్ రెండూ ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారులు, కాబట్టి ఈ దేశాల్లో అస్థిరత బంగారం డిమాండ్‌ను పెంచుతుంది. ఉదాహరణకు, 2002లో ఇండియా-పాక్ సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో బంగారం ధరలు 27 నెలల గరిష్ట స్థాయికి చేరాయి. అలాగే, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయంలో బంగారం ధరలు 8% పెరిగాయి. ఈ చారిత్రక ఉదాహరణలు యుద్ధ సమయాల్లో బంగారం ధరలు సాధారణంగా పెరుగుతాయని సూచిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా, ఈ ఘర్షణల కారణంగా బంగారం ధరలు మే 6, 2025న ఒక్క రోజులో 3.5% పెరిగి, ఔన్స్‌కు 2,450 డాలర్‌కి చేరాయి. ఈ పెరుగుదలకు ఇండియా-పాక్ ఘర్షణతో పాటు, అమెరికా-చైనా వాణిజ్య చర్చలు, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ వంటి ఇతర భౌగోళిక సమస్యలు కూడా దోహదపడ్డాయి. భారత రూపాయి విలువ తగ్గడం కూడా బంగారం దిగుమతులను ఖరీదైనదిగా చేస్తుంది, దీనివల్ల దేశీయ ధరలు పెరుగుతాయని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**బంగారం ధరలు తగ్గే చాన్స్ ఉందా?**

అయితే, కొన్ని రిపోర్టులు బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. మే 7, 2025న కొన్ని భారతీయ నగరాల్లో బంగారం ధరలు తగ్గాయి. ఉదాహరణకు, ముంబైలో 22-క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ. 90,750, 24-క్యారెట్ రూ. 99,000 వద్ద ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు 1.8% తగ్గి, ఔన్స్‌కు 3,369.65 డాలర్ కి చేరాయి. ఈ తగ్గుదలకు అమెరికా-చైనా వాణిజ్య చర్చలు ఉద్రిక్తతలను తగ్గించడం, ఫెడరల్ రిజర్వ్ రేట్లను మార్చకపోవడం వంటి కారణాలు దోహదపడ్డాయి. ఒకవేళ ఇండియా-పాక్ ఘర్షణలు తగ్గి, రూపాయి విలువ బలపడితే, బంగారం దిగుమతులు చౌకగా మారి, దేశీయ ధరలు తగ్గవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ బలపడటం కూడా బంగారం ధరలను తగ్గించే అంశం. డాలర్ బలంగా ఉన్నప్పుడు, ఇతర కరెన్సీలతో బంగారం కొనుగోలు ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. అలాగే, భారత్‌లో లాభాల స్వీకరణ (ప్రాఫిట్ బుకింగ్) కారణంగా కొన్ని ప్రాంతాల్లో ధరలు తగ్గాయి. ఒకవేళ ఈ ఘర్షణలు స్వల్పకాలికంగా ఉంటే, మార్కెట్ విశ్వాసం పెరిగి, బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంది.


**భారత్-పాక్ ఘర్షణల ప్రభావం**

భారత్-పాకిస్తాన్ ఘర్షణలు కేవలం బంగారం ధరలపైనే కాక, ఆర్థిక వ్యవస్థలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత్‌లో రక్షణ బడ్జెట్ పెరగడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆలస్యం కావడం వంటివి ఆర్థిక వృద్ధిని పరిమితం చేయవచ్చు. పాకిస్తాన్‌లో 22 బిలియన్ డాలర్ల బాహ్య రుణ ఒత్తిడి, రెమిటెన్స్‌లపై ఆధారపడటం వంటి సమస్యలు ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేయవచ్చు. ఈ ఆర్థిక అస్థిరత బంగారం డిమాండ్‌ను మరింత పెంచుతుంది, ఎందుకంటే ఈ రెండు దేశాలు బంగారం ఆధారిత సంస్కృతులను కలిగి ఉన్నాయి, పండుగలు, వివాహాల సమయంలో బంగారం కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతాయి.

**నిపుణులు ఏమంటున్నారు..?**

కొందరు నిపుణులు ఈ ఘర్షణలు తీవ్రమైతే బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు, ఆసియా టైమ్స్ రిపోర్ట్ ప్రకారం, ఈ ఘర్షణలు మరింత తీవ్రమైతే బంగారం ధరలు పెరగవచ్చు. అయితే, కోటక్ సెక్యూరిటీస్ నిపుణురాలు కైనత్ చైన్‌వాలా, ఒకవేళ ఉద్రిక్తతలు తగ్గితే, రూపాయి బలపడి, దేశీయ బంగారం ధరలు అంతర్జాతీయ ధరలతో పోలిస్తే గణనీయంగా తగ్గవచ్చని అభిప్రాయపడ్డారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లను తగ్గించే అవకాశం ఉంటే, బంగారం ధరలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చని కొందరు విశ్లేషకులు సూచిస్తున్నారు

## సిందూరం అంటే ఏమిటి దీని ప్రత్యేకత ఏమిటి



వెర్మిలియన్ రెండు రకాలు, మొదటిది సహజమైనది. రెండవది కృత్రిమ వెర్మిలియన్. ఎండిన ఒంటె పండ్ల విత్తనాలనుcబాగా ఎండబెట్టి, తరువాత రుబ్బుతారు. దీని తరువాత, పసుపు, సున్నం, పాదరసం కలిపి వెర్మిలియన్ తయారు చేస్తారు. ఇప్పుడు వెర్మిలియన్‌లో రసాయనాలను ఉపయోగించడం.. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. భారతీయ సంస్కృతిలో సిందూరానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. భారతీయ స్త్రీలలో సింధూరం అదృష్టానికి చిహ్నంగా పరిగణిస్తారు. దీనిని ఇంగ్లీషులో వెర్మిలియన్ అంటారు. దీనికి మతపరమైన ప్రాముఖ్యత కూడా ఉంది, కానీ వెర్మిలియన్ ఎలా తయారు చేస్తారు? దానిని ఎక్కడ పండిస్తారో మీకు తెలుసా? దాని గురించి తెలుసుకుందాం. ఈ వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గురించి తెలుసుకుందాం.

**ఈ ప్రత్యేక చెట్టు విత్తనాల నుండి సింధూరం తయారీ:**

సింధూరం చెట్టు గింజల నుండి తయారవుతుంది. ఈ చెట్టును కుంకుమ చెట్టు లేదా ఒంటె చెట్టు అంటారు. ఇది ఒక ఔషధ మొక్క, దీని వృక్షశాస్త్ర నామం బిక్సా ఒరియానా. ఇది జామ చెట్టును పోలి ఉంటుంది. ఇది 20 నుండి 25 అడుగుల పొడవు ఉంటుంది. ఒక చెట్టు నుండి ఒకటిన్నర కిలోగ్రాముల వరకు వెర్మిలియన్ విత్తనాలు వస్తాయి. సాధారణంగా దీని విత్తనాలను రంగులు అంటే వర్ణద్రవ్యం తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ప్రారంభ దశలో ఈ విత్తనం ఆకుపచ్చ రంగులో ఉంటుంది. తరువాత క్రమంగా ఎరుపు రంగులోకి మారుతుంది.

**వ్యవసాయం ఎక్కువగా ఎక్కడ ?**

వెర్మిలియన్ చెట్టును సూర్యకాంతి ఎక్కువగా ఉండే ప్రదేశంలో పెంచుతారు. భారతదేశంలో దీనిని ఎక్కువగా మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్‌లలో సాగు చేస్తారు. వెర్మిలియన్ మొక్కకు అనేక ఔషధ ప్రాముఖ్యత కూడా ఉంది. దీనిని సిందూరి అని కూడా అంటారు. సౌందర్య సాధనాలలో దీనిని లిప్‌స్టిక్, హెయిర్ డై, నెయిల్ పాలిష్, లిక్విడ్ వెర్మిలియన్ తయారీకి ఉపయోగిస్తారు. దీనితో పాటు దీని సహజ రంగును పెయింట్ల తయారీలో కూడా ఉపయోగిస్తారు. దీని మొక్కను విత్తనాలు, కోత నుండి పండిస్తారు. మీరు దానిని విత్తనాల నుండి పండిస్తే మీరు దానిని ఇంట్లో ఒక కుండ నేలలో నాటవచ్చు. సింధూరాన్ని ముందుగా తయారుచేసిన పెన్ను సహాయంతో కూడా అప్లై చేయవచ్చు.

## మళ్లీ షాకిచ్చిన బంగారం ఒక్కరోజులోనే భారీగా పెరిగిన ధరలు.. తులం ఎంత ఉందంటే



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

**వెండి ధరలు..**

హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.1,10,900

## ఆ విషయంలో జపాన్‌ను అధిగమించిన భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థాన



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో.. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు 4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, జపాన్ జిడిపి 4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జిడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది. ఆ సమయంలో భారతదేశ 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

**భారతదేశ వృద్ధి రేటు ఎంతగా ఉంటుంది?**

అంచనాల ప్రకారం.. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా రాబోయే పదేళ్ల పాటు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి 2025 నాటికి భారతదేశ వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. జనవరి ఔట్‌లుక్ నివేదిక దీనిని 6.5 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జిడిపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది. ప్రపంచ ఆర్థిక విధానాలకు సంబంధించిన అనిశ్చితి వినియోగదారులు, వాణిజ్యం, ఆర్థిక పరిణామాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి

## ప్రపంచంలోని టాప్ 5 యూట్యూబ్ ఛానెల్స్ ఇవే! నంబర్ 1లో ఏదో తెలుసా




తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం.. 2005లో ప్రారంభించినప్పటి నుండి యూట్యూబ్ ప్రపంచవ్యాప్తంగా వినోదం, విద్య, సమాచారానికి అత్యంత ఇష్టపడే మాధ్యమంగా మారింది. మీరు నవ్వాలనుకున్నా, తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం. ఇది నంబర్ 1: మిస్టర్ బీస్ట్ అని పిలువబడే జిమ్మీ డోనాల్డ్‌సన్ ప్రస్తుతం %శీబుబఎవ%లో అత్యధికంగా సభ్యత్వం పొందిన సృష్టికర్త. ఇది నంబర్ 1 స్థానంలో ఉంది. అతను తన %శీబుబఎవ% ఛానెల్‌ను 20 ఫిబ్రవరి 2012న ప్రారంభించాడు. అతని ఛానెల్‌లో 842 వీడియోలు ఉన్నాయి. అతని ఛానెల్‌కు 391 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. మిస్టర్ బీస్ట్ తన అద్భుతమైన సవాళ్లు, మిలియన్ డాలర్ల బహుమతులు, అద్భుతమైన విన్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. అతను 2017 లో 100,000 సార్లు లెక్కించిన తర్వాత సంచలనం సృష్టించాడు. అలాగే అప్పటి నుండి అతని వీడియోలు నిరంతరం వైరల్ అవుతున్నాయి. ఫోర్బ్స్ ప్రకారం.. అతని నికర విలువ దాదాపు 1 బిలియన్. టి-సిరీస్: రెండవ స్థానంలో భారతీయ సంగీత లేబుల్, చలనచిత్ర నిర్మాణ సంస్థ అయిన %ు%-సిరీస్ ఉంది. దీని ఛానెల్ బాలీవుడ్ పాటలు, సినిమా ట్రైలర్లు, మ్యూజిక్ వీడియోలతో నిండి ఉంది. ఈ ఛానెల్ హిందీ, పంజాబీ, ఇతర భాషలలోని పాటలతో భారతీయ, ప్రపంచ ప్రేక్షకులను కలుపుతుంది. ఈ ఛానెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో తర్వాత రెండవ స్థానంలో ఉంది. %ు%-సిరీస్ ఛానెల్‌లో దాదాపు 2200 వీడియోలు ఉన్నాయి. అదే సమయంలో ఈ ఛానెల్‌కు 293 మిలియన్ల మంది సభ్యులు ఉన్నారు. కోకోమెలాన్: పిల్లలకు అత్యంత ప్రజాదరణ పొందిన ఛానెళ్లలో కోకోమెలాన్ ఒకటి. అతని ఛానెల్‌లో దాదాపు 1400 వీడియోలు ఉన్నాయి. ఈ ఛానెల్ 2006లో ప్రారంభించారు. దీని యానిమేటెడ్ నర్సరీ రైమ్స్, విద్యా పాటలు దీనిని మూడవ స్థానానికి తీసుకువచ్చాయి. రంగురంగుల గ్రాఫిక్స్, ఆకర్షణీయమైన బాణీలు, సరళమైన భాష పిల్లలను మళ్లీ మళ్లీ వచ్చేలా చేస్తాయి. దాని "బాత్ సాంగ్" వీడియో 5 బిలియన్లకు పైగా వీక్షించారు. సెట్ ఇండియా: సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ ఇండియా ఒక ప్రముఖ హిందీ వినోద ఛానల్. ఇది టీవీ షోలు, రియాలిటీ షోలు, డ్రామా సీరియల్స్ కు బాగా ప్రాచుర్యం పొందింది. ఈ ఛానెల్ భారతీయ టెలివిజన్ ప్రపంచంలో ఒక పెద్ద పేరు, 24/7 వినోదానికి ప్రసిద్ధి చెందింది. డయానా కిడ్స్ షో: కిడ్స్ డయానా షోలో చిన్న అమ్మాయి డయానా, ఆమె సోదరుడు రోమా సరదాగా, సృజనాత్మకంగా ఉండే వీడియోలలో కనిపిస్తారు. పిల్లల వినోదం కోసం రూపొందించిన ఈ ఛానెల్ అనేక భాషలలో అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా పిల్లల మొదటి ఎంపికగా మారింది. యానిమేషన్, లైవ్ యాక్టింగ్, సంగీతం అద్భుతమైన కలయిక దీనిని ప్రత్యేకంగా చేస్తుంది.

## భారతదేశంలో రైళ్లకు వేర్వేరు పేర్లు ఎలా పెడతారో తెలుసా



రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.

**1 / 6**

రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు.



బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు. రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు. బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు.

**2 / 6**

రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు.

**3 / 6**

శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది. శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది.

**4 / 6**

దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది. దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది.

**5 / 6**


ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది. ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది.




# వెంకీమామ పర్ఫెక్ట్ పండగ సినిమా..!

సూపర్ స్టార్ మహేష్ బాబు సోషల్ మీడియా వేదికగా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేసి చిత్ర బృందానికి బెస్ట్ విషెస్ అందజేశారు. విక్టరీ వెంకటేష్, డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వస్తోన్న హ్యాట్రిక్ మూవీ "సంక్రాంతికి వస్తున్నాం". దిల్ రాజు ప్రొడక్షన్ లో రూపొందిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవలే రిలీజ్ చేసిన ప్రమోషనల కంటెంట్ కు అనూహ్య స్పందన లభించింది. ఇప్పటివరకు విడుదలైన మూడు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ఈ మధ్య కాలంలో ఎక్కడ చూసినా ఈ పాటలే వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రమోషన్స్ లో భాగంగా సోమవారం సాయంత్రం థియేట్రికల్ ట్రైలర్ ను ఆవిష్కరించారు. సూపర్ స్టార్ మహేష్ బాబు సోషల్ మీడియా వేదికగా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేసి చిత్ర బృందానికి బెస్ట్ విషెస్ అందజేశారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ 'ఎక్స్' లో పోస్ట్ చేస్తూ "చూస్తుంటే ఖచ్చితంగా హిట్ అయ్యేలా ఉంది. మా పెద్దోడు వెంకటేష్, నా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కలిసి చేసిన ఈ మూవీ ట్రైలర్ లాంచ్ చేయడం ఆనందంగా ఉంది. మీ ఇద్దరికీ హ్యాట్రిక్ విజయం సాధించాలని, మొత్తం టీంకు ఈ సంక్రాంతి మెమరబుల్ గా ఉండాలని కోరుకుంటున్నాను. జనవరి 14న సినిమా కోసం ఎదురు చూస్తున్నాను" అని పేర్కొన్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' ట్రైలర్ లోకి వెళ్తే, కథంతా అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి శ్రీనివాస్ అవసరాల కిడ్నాప్ చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. ఈ విషయం బయటకు తెలిస్తే అర నిమిషంలో ప్రభుత్వం కూలిపోయే ప్రమాదం ఉందని అంటున్న నరేష్ వీకే.. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి, ప్రభుత్వం కోసం పనిచేసేవాడు ఒక్కడు కావాలి అని అంటుండగా, ఎక్స్ కాప్ గా వెంకటేష్ ను చూపించారు. పర్ఫెక్ట్ ఫ్యామిలీ మ్యాన్ అయిన వెంకీ తన ఎక్స్ లెంట్ వైఫ్ (ఐశ్వర్య రాజేష్) తో ఆనందకరమైన జీవితాన్ని గడుపుతున్నాడు. అయితే తమ అన్యోన్యమైన దాంపత్యానికి దృష్టి పెట్టేవారే లేరని అనుకుంటుండగా.. వారి లైఫ్ లోకి వెంకటేష్ ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, ప్రస్తుతం పోలీసుగా ఉన్న మీను (మీనాక్షి చౌదరి) ఎంట్రీ ఇచ్చింది. కిడ్నాప్ కేసును పరిష్కరించడంలో సహాయం కోరుతూ వెంకీ ఫ్యామిలీకి మీనాక్షి ఎంటర్ అయిన తర్వాత, వారి ప్రశాంతమైన జీవితం చెదిరిపోతుంది. మీ ఆయన మీద ఎలాంటి ఫీలింగ్ లేదని మీను చెప్పినా, భాగ్యం మనసులో ఎక్కడో చిన్న అనుమానం మొదలవుతుంది. అందుకే ఈ ఆపరేషన్ లో తన భర్తతో పాటుగా వెళ్లాలని భాగ్యం నిర్ణయించుకుంది. ఎక్స్ కాప్, ఎక్స్ లెంట్ వైఫ్, ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ కలిసి మిషన్ చేపట్టిన తర్వాత అసలైన ఛాలెంజ్ ఎదురైనట్లు ట్రైలర్ లో చూపించారు. అక్కడి నుంచి ఈ ట్రయాంగిల్ క్రైమ్ స్టోరీ ఆద్యంతం ఆసక్తికరంగా ఆకట్టునేలా సాగింది. టాలీవుడ్ లో అపజయం ఎరుగని దర్శకుడుగా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి.. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సరికొత్త జోనర్ లో తనకు కలిసొచ్చిన కామెడీని పండించే ప్రయత్నం చేసారు. ఒక రెగ్యులర్ ఎంటర్‌టైనర్ లా కాకుండా, ఈసారి పూర్తి భిన్నమైన ఫ్రెష్ కంటెంట్ తో వస్తున్నారని హింట్ ఇచ్చారు. ట్రైలర్‌లో సూచించినట్లుగా సినిమాలో ఎన్నో ట్విస్టులు, థ్రిల్స్, యాక్షన్, డ్రామా ఉండబోతున్నాయని తెలుస్తోంది. వెంకటేష్ ఎప్పటిలాగే తనకు అలవాటైన పాత్రలో అద్భుతమైన నటన కనబరిచారు. కామెడీ, ఫ్యామిలీ డైనమిక్స్, హై-ఆక్టేన్ యాక్షన్ సీన్స్ లో అవలీలగా నటించారు. ముఖ్యంగా భార్య, మాజీ ప్రేయసి మధ్య నలిగిపోయే సన్నివేశాలు కడుపుబ్బా నవ్విస్తాయి. "ప్రతి సినిమా రిలీజ్ కు ముందు ఒక టీజర్ ఉన్నట్లు, ప్రతీ మగాడికి పెళ్ళికి ముందు ఒక లవర్ ఉంటుంది. ఇట్స్ నేచురల్" అని వెంకీ చెప్పే డైలాగ్, చివర్లో దయచేసి పెళ్ళాలకు ఫ్లాష్ బ్యాక్ లో లవ్ స్టోరీని చెప్పకండి అంటూ తనదైన శైలిలో ఏడుస్తూ చెప్పే సీన్ హైలెట్ గా నిలిచాయి. ఇక ఆదర్శవంతమైన భార్యగా, కాస్త ఇన్నోసెంట్ హౌస్ వైఫ్ పాత్రలో ఐశ్వర్య రాజేష్ ఆకట్టుకుంది. వెంకటేష్ మాజీ ప్రియురాలుగా, దృఢనిశ్చయం కలిగిన పోలీసుగా మీనాక్షి చౌదరి కనిపించింది. ట్రైలర్ కు కాస్త గ్లామర్ ను జోడించింది. 'ప్రెస్ మీట్ పెట్టి పెంట పెంట చేస్తా' 'హిస్టరీలో వీడు ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ తో వచ్చిన ప్రతీసారి విక్టరీ' అంటూ 'యానిమల్' ఫేమ్ ఉపేంద్ర లిమాయే తన సొంత వాయిస్ తో చెప్పిన డైలాగ్స్ అలరిస్తాయి. వీటీ గణేష్, సాయి కుమార్, పృథ్వీరాజ్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి తదితరులు ఇతర పాత్రల్లో కనిపించారు. ఓవరాల్ గా ఫన్, యాక్షన్, సస్పెన్స్, ఫ్యామిలీ డ్రామా కలబోసిన 'సంక్రాంతికి వస్తున్నాం' ట్రైలర్ విశేషంగా ఆకట్టుకుంటోంది. సాంకేతిక పరంగా విజువల్స్ చాలా క్వాలిటీగా ఉన్నాయి. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, భీమ్స్ సిసిరోలియో బ్యాగ్రౌండ్ స్కోర్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణ విలువలు బాగున్నాయి. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్నినిర్మిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా, తమ్మిరాజు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ స్క్రీన్‌ప్లే అందించారు. సంక్రాంతికి హాయిగా ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా, పర్ఫెక్ట్ పండుగ సినిమాగా రెడీ అయిన 'సంక్రాంతికి వస్తున్నాం' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి.





# బాలయ్య - వెంకీ - చరణ్.. ఇది రెండోసారి!

రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' మూవీ జనవరి 10న థియేటర్స్ లోకి వస్తోంది. బాలకృష్ణ జనవరి 12న 'డాకు మహారాజ్' తో రాబోతున్నారు. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో విక్టరీ వెంకటేష్ థియేటర్స్ లోకి వస్తున్నారు. ఈ సంక్రాంతికి 'గేమ్ చేంజర్' మూవీ తో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'డాకు మహారాజ్' చిత్రంతో నందమూరి బాలకృష్ణ, 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో విక్టరీ వెంకటేష్ ప్రేక్షకుల ముందుకొచ్చి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ మూడు సినిమాలపైన అంచనాలు భారీగానే ఉన్నాయి. 'గేమ్ చేంజర్' ట్రైలర్ రిలీజ్ తర్వాత హైప్ పెరిగింది. 'డాకు మహారాజ్' వైబ్ కూడా పాజిటివ్ గానే నడుస్తోంది. ఇక 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఫెస్టివల్ మూడ్ ని ఇప్పటికే తీసుకొచ్చేసింది. వీటిలో ఏ సినిమా ప్రేక్షకులని ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే 2019లో కూడా ఇదే హీరోలు బాక్సాఫీస్ దగ్గర పోటీ పడ్డారు. 'ఆర్ఆర్ఆర్' కి ముందు రామ్ చరణ్ బోయపాటి దర్శకత్వంలో 'వినయ విధేయ రామా' సినిమా చేశారు. ఈ సినిమా జనవరి 11న థియేటర్స్ లో రిలీజ్ అయ్యింది. ఇక బాలయ్య 'కథానాయకుడు' సినిమాతో జనవరి 9న ప్రేక్షకుల ముందుకి వచ్చాడు. అలాగే విక్టరీ వెంకటేష్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిన 'ఎఫ్ 2' మూవీ జనవరి 12 న రిలీజ్ అయ్యింది. ఈ మూడింటిలో 'ఎఫ్ 2' సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకొని బాక్సాఫీస్ విన్నర్ గా నిలిచింది. మిగిలిన సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. ఈ ఏడాది ఈ ముగ్గురు హీరోలు మరోసారి బాక్సాఫీస్ దగ్గర పోటీ పడుతున్నారు. రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' మూవీ జనవరి 10న థియేటర్స్ లోకి వస్తోంది. బాలకృష్ణ జనవరి 12న 'డాకు మహారాజ్' తో రాబోతున్నారు. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో విక్టరీ వెంకటేష్ థియేటర్స్ లోకి వస్తున్నారు. ఈ మూడు సినిమాలలో రెండింటిని దిల్ రాజు నిర్మించారు. ఇక 'డాకు మహారాజ్' సినిమా నైజాం రైట్స్ ని దిల్ రాజు దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో దిల్ రాజుకి ఈ మూడు సినిమాల సక్సెస్ లు చాలా అవసరం అని చెప్పాలి. మరి వీటిలో ఏది ఈ ఏడాది బాక్సాఫీస్ విన్నర్ గా నిలుస్తుందనేది ఆసక్తికరంగా మారింది. రామ్ చరణ్ 'ఆర్ఆర్ఆర్' లాంటి సక్సెస్ తర్వాత పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్ స్టామినా ఎంత ఉందనేది 'గేమ్ చేంజర్' చిత్రంతో ప్రూవ్ చేసుకోబోతున్నాడు. హ్యాట్రిక్ హిట్స్ తో జోరు మీద ఉన్న బాలయ్య 'డాకు మహారాజ్' తో తన బ్రాండ్ ఇమేజ్ ని మరింత పెంచుకోవాలని అనుకుంటున్నారు. 'ఎఫ్2', 'ఎఫ్3'లతో రెండు హిట్స్ అందుకున్న వెంకటేష్ అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న ఈ చిత్రంతో హ్యాట్రిక్ సక్సెస్ ని అందుకోవాలని భావిస్తున్నారు. మరి వీటిలో ఆడియన్స్ పట్టం కట్టేది దేనికో చూడాలి.

# కింగ్‌స్టన్.. సముద్ర రహస్యాలతో రాబోతున్న జీవి ప్రకాష్

ఈ చిత్రంలో జివి ప్రకాష్ కుమార్ ఒక ప్రత్యేక ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ఆయన తన 25వ చిత్రాన్ని కథానాయకుడిగా చేస్తూ, నిర్మాతగానూ మారడం విశేషం. తమిళ సినీ పరిశ్రమలో సంగీత దర్శకుడిగా పేరు పొందిన జివి ప్రకాష్ కుమార్, ఇప్పుడు హీరోగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. లేటెస్ట్ గా అతను నటిస్తున్న 'కింగ్‌స్టన్' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఈ పోస్టర్‌ను ప్రముఖ నటుడు శివకార్తికేయన్ విడుదల చేయడంతో సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఫస్ట్ లుక్‌లో జివి ప్రకాష్ ఓ బోట్ పై నిలబడి, చేతిలో దీపం పట్టుకుని కనిపిస్తున్న దృశ్యం సినిమాకు సంబంధించిన విభిన్నతను హైలైట్ చేస్తోంది. 'కింగ్‌స్టన్' చిత్రానికి కమల్ ప్రకాష్ దర్శకత్వం వహిస్తున్నారు. సముద్ర నేపథ్యంలోని ఈ హారర్ అడ్వెంచర్ జానర్‌లో సాగే కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతి కలిగించనుందని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. జివి ప్రకాష్ సరసన దివ్య భారతీ కథానాయికగా నటిస్తుండగా, 'మెర్కు తొడర్చి మలై' ఫేమ్ ఆంటోని, చేతన్, కుమారవెల్, సాబు మోహన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విజువల్స్‌ను గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రఫీ ద్వారా తెరపైకి తీసుకురానున్నారు. జివి ప్రకాష్ స్వయంగా సంగీతం అందించడం ఈ చిత్రానికి అదనపు ఆకర్షణగా నిలుస్తుంది. భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్, ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంభాషణలు ధివేక్ అందించగా, సాంకేతిక విభాగాల్లో కూడా అత్యుత్తమ నిపుణులు పని చేస్తున్నారు. ఈ చిత్రంలో జివి ప్రకాష్ కుమార్ ఒక ప్రత్యేక ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ఆయన తన 25వ చిత్రాన్ని కథానాయకుడిగా చేస్తూ, నిర్మాతగానూ మారడం విశేషం. ఆయన తన పారలల్ యూనివర్స్ పిక్చర్స్ బ్యానర్ కింద ఈ సినిమా నిర్మిస్తున్నారు. సముద్రం నేపథ్యంలో సాగే కథతో వస్తున్న ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కింగ్‌స్టన్ సినిమాకు సంబంధించిన టీజర్‌ను జనవరి 9న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ టీజర్ సినిమాపై ఆసక్తిని మరింతగా పెంచే అవకాశం ఉంది. ఈ సినిమాను రూపొందించడంలో ప్రొడక్షన్ హౌస్ జీ స్టూడియోస్ ఇచ్చిన మద్దతు సినిమాకు మరింత బూస్ట్ ఇవ్వనున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. జివి ప్రకాష్‌తో పాటు డైరెక్టర్ కమల్ ప్రకాష్ చేసిన కృషి తప్పకుండా ఈ సినిమాను భారీ విజయాల బాటలో నిలబెట్టనున్నాయని మేకర్స్ అంటున్నారు. ఇక ఫస్ట్ లుక్ పోస్టర్ చూసిన ప్రతి ఒక్కరూ సినిమా విశేషాలపై మరింత ఆసక్తి చూపుతున్నారు. సముద్రం నేపథ్యంలో హారర్ అడ్వెంచర్ కథతో కొత్తదనాన్ని అందించనున్న ఈ చిత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మరి ఈ 'కింగ్‌స్టన్' సినిమా ఎంత కొత్త అనుభవం ఇస్తుందో చూడాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే.




# బుట్ట బొమ్మ ఈ సారి పక్కా ప్లానింగ్ తో..!

ఒకప్పుడు గ్లామర్ కే ప్రాధాన్యత ఇస్తూ సినిమాలు చేసిన అమ్మడు ఇప్పుడు నటనా ప్రాధాన్యత ఉన్న పాత్రలను కూడా చేయాలని భావిస్తుంది. బుట్ట బొమ్మ పూజా హెగ్దేని టాలీవుడ్ దూరం పెట్టినా కూడా మొన్నటిదాకా ఒకటి రెండు అవకాశాలతో సరిపెట్టుకున్న అమ్మడు ఇప్పుడు ఏకంగా ఐదారు సినిమాలతో బిజీ బిజీగా మారింది. బాలీవుడ్ లో షాహిద్ కపూర్ తో దేవా సినిమా చేస్తున్న అమ్మడు ఆ సినిమా తర్వాత రెండు ఆఫర్లను పట్టేసింది. ఇక కోలీవుడ్ లో దళపతి విజయ్ సినిమాతో పాటుగా సూర్య రెట్రోలో కూడా నటిస్తుంది. ఈ సినిమాలతో అక్కడ కూడా మళ్లీ తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది అమ్మడు. పూజా హెగ్దే ఈసారి పక్కా ప్లానింగ్ తో సినిమాలు చేస్తుందని అనిపిస్తుంది. ఒకప్పుడు గ్లామర్ కే ప్రాధాన్యత ఇస్తూ సినిమాలు చేసిన అమ్మడు ఇప్పుడు నటనా ప్రాధాన్యత ఉన్న పాత్రలను కూడా చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బుట్ట బొమ్మ పూజా హెగ్దే తన సినిమాల అవకాశాల గురించి రీసెంట్ గా మాట్లాడింది. తన కెరీర్ సంతృప్తికరంగా ఉందని అంటున్న అమ్మడు. పాత్రల ఎంపిక కాదు అందులో జీవించడం ముఖ్యమని అంటుంది. అంతేకాదు ప్రొఫెషనల్ గా ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉన్నా అంటుంది పూజా. సినిమాలో పూజా హెగ్దే ఉంది అంటే గ్లామర్ షో తప్పనిసరి అని ఫిక్స్ అయ్యారు ఆడియన్స్. అలాంటిది అమ్మడు పాత్ర ప్రాధాన్యత ఉంటేనే గ్లామర్ షో చేస్తానని అంటుంది. అది కొంతమేరకు మంచిదే అయినా అమ్మడి థై షోకి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు కాబట్టి వాళ్లని నిరాశ పరచకుండా ఉంటే బెటర్ అని చెప్పొచ్చు. తెలుగులో ఒకటి రెండు సినిమాల డిస్కషన్స్ జరుగుతున్నాయని తెలుస్తున్నా వాటిలో ఏది ఫైనల్ అవ్వలేదు. తెలుగులో మొన్నటిదాకా స్టార్ సినిమా అయితే ఆమె ఫస్ట్ ఆప్షన్ అనిపించగా ఇప్పుడు అమ్మడు తిరిగి మళ్లీ అలాంటి ఛాన్స్ లు పొందేందుకు చాలా కష్టపడుతుంది. మరి పూజా బేబీ పెడుతున్న ఈ ఎఫర్ట్స్ అమ్మడికి ఏమేరకు ఫలితాన్ని అందిస్తాయన్నది చూడాలి. పూజా హెగ్దే గ్లామర్ కాకుండా యాక్టింగ్ మీద ఎక్కువ ఫోకస్ చేస్తే మాత్రం ఫ్యాన్స్ హర్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. బాలీవుడ్ సినిమాలేమో కానీ తమిళ్ లో పూజా చేస్తున్న రెండు సినిమాలు భారీ అంచనాలతో వస్తున్నాయి కాబట్టి వాటితో పూజా అక్కడ తిరుగులేని క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు.



# పార్వతిదేవిగా చందమామ

అందుకే ఆమె మెల్లగా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకునే ఉద్దేశ్యంతో సినిమాలు చేస్తూ వస్తుంది. చందమామ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఈ మధ్య కాలంలో సినిమాల్లో కాస్త వెనుక పడింది అంటూ ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాల పాటు టాలీవుడ్‌లో ఓ రేంజ్‌లో సినిమాలు చేసి సీనియర్, జూనియర్, స్టార్, సూపర్ స్టార్, కొత్త హీరోలు ఇలా అందరితోనూ సినిమాలు చేసిన కాజల్ అగర్వాల్ ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టింది. పెళ్లి అయ్యి తల్లి అయిన తర్వాత కాజల్ అగర్వాల్ మునుపటి మాదిరిగా సినిమాలు చేయాలని భావించినా సాధ్యం కావడం లేదు. ఆమెకు కోరుకున్న ఆఫర్లు దక్కడం లేదు. అందుకే ఆమె మెల్లగా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకునే ఉద్దేశ్యంతో సినిమాలు చేస్తూ వస్తుంది. గెస్ట్ అప్పియరెన్స్, ముఖ్య పాత్రలకు కాజల్ అగర్వాల్ గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. అందులో భాగంగానే మంచు విష్ణు హీరోగా రూపొందుతున్న కన్నప్ప సినిమాలో కీలకమైన పార్వతీదేవి పాత్రలో నటించింది. శివుని భక్తుడి సినిమా అయిన కన్నప్పలో పార్వతి దేవికి ఏ స్థాయి పాత్ర ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కనుక ఆమె కనిపించేది కొద్ది సమయం అయినా కథలో కీలకం అయ్యి ఉంటుంది. అంతే కాకుండా ఆమె కనిపించే సీన్స్ సినిమాకు అత్యంత కీలకంగా ఉంటాయనే అభిప్రాయం ను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ కన్నప్ప సినిమాలో నటిస్తున్నట్లుగా మేము గతంలోనే చెప్పుకొచ్చాము. కన్నప్ప కోసం కాజల్ అగర్వాల్ చాలా రోజుల క్రితమే షూటింగ్‌ను ముగించింది. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మెల్ల మెల్లగా చిత్ర యూనిట్ సభ్యులు సినిమాలో నటించిన వారిని పరిచయం చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే కొన్ని రోజుల క్రితం మోహన్‌లాల్ లుక్‌ను రివీల్ చేసిన మేకర్స్ ఇప్పుడు చందమామ బ్యూటీ కాజల్ అగర్వాల్ లుక్‌ను రివీల్ చేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో కాజల్ అగర్వాల్ లేబా ఓరియంటెడ్ సినిమాలు చేస్తూ వస్తున్న విషయం తెల్సిందే. ఇలాంటి సమయంలో కన్నప్ప వంటి సినిమాలో ముఖ్య పాత్రలో కాజల్ నటించడం ద్వారా కచ్చితంగా ఆమె కెరీర్‌కి కీలకం అనడంలో సందేహం లేదు. పార్వతి దేవి గా గతంలో నటించిన వారు ఎంతో మంది మంచి పేరు సొంతం చేసుకున్నారు. ముఖ్యంగా సీరియల్స్‌లో పార్వతి దేవి పాత్రలో నటించిన వారు హీరోయిన్గా నిలిచారు. అందుకే కాజల్ అగర్వాల్ ను హీరోయిన్‌గా చూడటం ద్వారా ముందు ముందు ఆమెను మరిన్ని మంచి పెద్ద సినిమాల్లో చూసే అవకాశం వస్తుంది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కన్నప్ప ఈ ఏడాది ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ప్రభాస్‌తో పాటు పలువురు స్టార్స్ ఈ సినిమాలో కనిపించబోతున్నారు. ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను మంచు విష్ణు భారీ బడ్జెట్‌తో నిర్మించారు. మోహన్ బాబు ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించడంతో పాటు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు.




Printed and Published and Owned by Dr. K. HARINATHAREDDYon behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.co